


16వ పేజీలో...

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

- 5కే రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల




# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 20, ఆగష్టు 2023 16 పేజీలు


### రెండవ ఏఎన్ఎంల సమస్యలు..

## పరిష్కారమయ్యేనా?



### సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్



2 లో..

ప్రభాతవార్త, ఖమ్మం

రెండు దశాబ్దాలుగా గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్నారు రెండవ ఏఎన్ఎంలు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ జరుగుతుందనే ఆశతో విధులను నిర్వహిస్తూ గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్నారు. ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు నీరుగారడం ఒక్కసారిగా ఉద్యోగాల

### మణుగూరులో..

## స్వల్ప భూకంపం




16వ పేజీలో...

మణుగూరు మండలంలో శనివారం భూమి స్వల్పంగా కంపించింది. భూకంప తీవ్రతపై ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన ప్రకటన చేయనప్పటికీ మణుగూరు మం డల, పట్టణ ప్రజలు భూ కంపానికి భయంతో వణికి పో యారు. సింగరేణి పరిహాక ప్రాంతం కావడంతో రోజు వారీగా సింగరేణి సంస్థలో ఓ బీ, బొగ్గు వెలికి తీసేందుకు సంస్థలో జరుగుతున్న బ్లాసింగ్‌గా తొలుత ప్రజలు భావిం చారు. భూమి కంపించన సమయం సాయంత్రం 4:35 నిమిషాలు కావ డంతో జరిగిన భూ ప్రకంపనతో సింగరేణి సంస్థకు ఎటువంటి సంబంధం లేనట్లుగా నిర్ధారణ అయ్యింది.



5వ పేజీలో...

### తహసీల్దార్ అందుబాటులో లేక..

## అవస్థలు

- -సర్టిఫికెట్‌ల జారీలో జాప్యంతో విద్యార్థుల ఆందోళన
- -సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నామని ప్రజలు గగ్గోలు
- -భూ రిజిస్ట్రేషన్‌లు జరగక కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న రైతులు

ఎర్రుపాలెంలో ప్రజలకు ఇబ్బందులు




## కుల వృత్తులకు ప్రోత్సాహం

- -ఈ నెల 21న కుల వృత్తుల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ
- -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



8వ పేజీలో...




# రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కారమయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి..)

భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడంతో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలు నిరవధిక సమ్మె బాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. వేతనాలను పెంచాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. 2007 నుండి రెండవ ఎఎన్ఎంలు పనిచేస్తున్నారు. గ్రామాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా వారికి వైద్య సౌకర్యాలు కల్పించే నిమిత్తం రెండవ ఎఎన్ఎంలు అవసరం ఉండడంతో కాంట్రాక్టు పద్ధతిపై నియమించారు. నెలకు రూ. 25 వేలు ప్రభుత్వం వేతనం చెల్లిస్తుంది. 16 ఏళ్లుగా సేవలందిస్తున్నందుకు గాను సర్వీస్ క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆశించారు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో నిరాశకు గురై తప్పని పరిస్థితుల్లో ఆందోళనకు దిగారు. పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, ఆర్‌బిఎస్‌కె, ఆర్‌సిహెచ్‌లలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలకు ఎలాంటి షరతులు విధించకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంహెచ్ఎస్ఆర్‌బి విడుదల చేసిన ఎంపిహెచ్‌డబ్ల్యు ఫిమేల్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలంటున్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్న ఎఎన్ఎంలను సైతం రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. సమస్యను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని ఎఎన్ఎంలు పేర్కొన్నారు. ప్రసూతి సంరక్షణలో, పిల్లల ఆరోగ్య విషయాల్లో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. కుటుంబ నియంత్రణ సేవలు, పర్యావరణ పరిశుభ్రత, అంటు వ్యాధుల నివారణ, రోగ నిరోధక టీకాలు వేయడంలో నిత్యం శ్రమిస్తున్నారు. 32 రకాల రికార్డులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. 40 రకాల విధులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అమలులో కార్యరూపం దాల్చేలా కృషి చేస్తున్నారు. విలువైన సేవలందిస్తున్న రెండవ ఎఎన్ఎంల సర్వీస్‌ను క్రమబద్ధీకరించకపోగా నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత మేరకు సమంజసమని ఏఐటియుసి నాయకులు ఆరోపిస్తున్నారు. వారి సమ్మెకు పూర్తి సంఘీభావం తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించినందున రెండవ ఎఎన్ఎంల సమస్య పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

# ఓటర్లకు ఓటే వజ్రాయుధం

-జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్



మరిపెడ, ఆగస్టు19, ప్రభాతవార్త

ప్రతి మనిషి తమ వజ్రాయుధం లాంటి ఓటును ప్రజాసేవ చేసే వారికి ఓటువేసి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు అయ్యే విధంగా అవగాహన కల్పిస్తూ 5కే రన్‌ను తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబుతో కలసి బెలూన్స్ ఎగురవేసి అట్టహాసంగా ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు 18సంవత్సరాలు నిండిన యువతీయువకులు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అప్పుడే తమకు నచ్చిన నాయకున్ని ఎన్నికల్లో ఎన్నుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, ఎంపిడివో ధన్‌సింగ్, మరిపెడ సిఐ రాజు, మున్సిపల్ కమీషనర్ రాజు, ఇంచార్జ్ ఎంపివో రామకృష్ణ, నర్సింహులపేట ఎంపిడివో సత్యనారాయణరెడ్డి, ఆర్ఐ భూక్య నంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు ఒక ఆయుధం

-5కే రన్ జెండా ఊపి ప్రారంభించిన

ఏఎస్పీ పారితోష్ పంకజ్




భద్రాచలం ప్రభాతవార్త :

నేడు ఖచ్చితంగా ఓటు వేస్తానని, అది నా బాధ్యత అని ప్రతి ఒక్కరూ నిర్ణయించుకోవాలని ఏఎస్పీ పారితోష్ పంకజ్ పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 5కే రన్ నిర్వహించినట్లు తెలిపారు. శనివారం సీఆర్‌పీఎఫ్ సెకండ్ 141 బెటాలియన్ కమాండెంట్ సెకండ్ కమాండెంట్ సింగర్ విల్ల్ గిఫ్ట్ కమలవీరు, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌లతోక కలిసి భద్రాచలంలోని బ్రిడ్జిసెంటర్ నుండి కూనవరం రోడ్డులోని సీఆర్‌పీఎఫ్ క్యాంపు వరకు నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కే రన్‌లో ప్రజలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ .. ఓటు విలువ ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని, వచ్చే అక్టోబర్ 1వ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఇప్పుడు నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారం 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచారం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఖచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను .. అది నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని, గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘవీర్ దీప్తి కమాండెంట్ డా.రామకృష్ణారెడ్డి, భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, మారుతీ నర్సింగ్ కళాశాలు, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ప్రపంచస్థాయి పరిశోధన




ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :

ప్రపంచస్థాయి పరిశోధన కేయూలోజరుగుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో శనివారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 48వ వ్యవస్థాపన దినోత్సవం, న్యాక్ సక్సెస్ మీట్‌లో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎన్నో చర్చలకు కేయూ వేదిక కావాలని, దక్షిణ భారతదేశంలోనే ఒక గొప్ప విశ్వవిద్యాలయంగా వెలుగుతుందని, రాబోయే రోజుల్లో ఒక రోడ్‌మ్యాప్‌తో ముందుకు పోవాలని, న్యాక్ ఏ+ గ్రేడింగ్ అందరి సమిష్టి విజయం అని, సంఘర్షణలోనే ఒక సమాధానం వస్తుందని, మానవ వనరులను సక్రమంగా వాడుకుని యూనివర్సిటీని ముందుకు తీసుకపోతానని, కేయూ దేనిలోను తీసిపోదు అని మన సేవలకు మార్కెట్ చేసుకోవాలన్నారు. అనంతరం న్యాక్ పూర్వపు సంచాలకులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గొప్పదైన చరిత్ర కేయూ కలిగి ఉందని, ఈ విశ్వవిద్యాలయ స్థాపన ఈ ప్రాంత వెనుకబడిన గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి స్థాపించబడిందని, విద్యార్థులుఈ గడ్డ చరిత్ర తెలుసుకోవాలని, నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల జన్మహక్కు అని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ విశ్రాంత వైస్‌చాన్సలర్ ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య ఎస్.నరసింహాచారి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య ఎ.సదానందం, ఆచార్య పి.ఇంద్రసేనారెడ్డి, ఆచార్య చిలక సంజీవ, ఆచార్య విజయలక్ష్మి, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎస్.రాంరెడ్డి, ఆచార్య పి.కృష్ణమాచారి, విశ్రాంత బోధనేతర సిబ్బంది కార్యదర్శి డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌కుమార్ లోథ్, బోధనేతర సిబ్బంది, కార్యదర్శి వల్లాల తిరుపతి, వివిధ విభాగాల బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలి

పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌కు తప్పక హాజరుకావాలి

ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

వెంకటాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబూరావు అధ్యక్షతన జరిగిన పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతి పై సమీక్షించారు. సమావేశంలోనే పేరెంట్స్ ముందు విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు పాఠ్యాంశాలను చదివించారు. పాఠశాల పనితీరు చాలా బాగుందని, జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన మంచిగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాలలకు స్కావెంజర్లు లేక ఇబ్బందులు జరుగుతున్నాయని వారు డీఈఓను కోరగా వీలైనంత త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు నియమించబడతారని అన్నారు. అనంతరం డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు రెగ్యులర్‌గా పంపించాలని, ఏ విధంగా అభ్యసిస్తున్నారో తెలుసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థుల చదువుకై కొంత సమయం కేటాయించాలని కోరారు. తమ పిల్లలకు మంచి చదువును అందిస్తే వారు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు. విద్యార్థుల ప్రగతిని, మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయులతో చర్చించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని డీఈఓ తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వచ్చినాక చరవాణిలు ఇవ్వకూడదని, ఒకవేళ చరవాణి ఇవ్వాల్సి వస్తే పిల్లలు ఫోన్లో ఏం చూస్తున్నారో గమనించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ గతంలో ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమం ప్రవేశపెట్టిన విధంగానే ఉన్నత పాఠశాలల్లో కూడా ఉన్నతి కార్యక్రమం ప్రవేశపెట్టేందుకు సుముఖంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల యొక్క పరిస్థితి గతంలో కంటే ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాయని, మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. విద్యార్థులకు బోధన ఇంగ్లీషు మీడియంలో బోధిస్తూ ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా బోధించడం వలన పూర్తిగా అర్థమయ్యే విధంగా ఉంటుందని డీఈఓ పాణిని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠ్య పుస్తకాలతో పాటు లైబ్రరీ పుస్తకాలు చదువాలని, క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పైసా ఖర్చు ఉండదని, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, 2 జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం పెడుతూ ఉపాధ్యాయులు మంచి బోధన చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్‌లు బీకుర్తి రమేష్, మహేందర్, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, సీనియర్ ఉపాధ్యాయులు ఫిరోజ్, సాంబయ్య, అంబేద్కర్, కిరణ్ కుమార్, మహేష్, జూనియర్ అసిస్టెంట్ సత్యం, పీఈటీ నాగేందర్, ఓడెలు వేణు గోపాల్, ప్రవీణ, సుమలత, సీఆర్పీ కుమార్ పాల్గొన్నారు.

# ఒకే రోజు వృద్ధ దంపతుల మృతి- చంద్రుపట్లలో విషాదఛాయలు



**కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు రాయల అప్పయ్య (103), రాయల తిరుపతమ్మ (96) ఒకే రోజు మృతిచెందారు. తిరుపతమ్మకు రెండు రోజుల క్రితం గుండెపోటు రాగా ఖమ్మం హాస్పటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. భార్య మృతిని జీర్ణించుకోలేకపోయిన భర్త అప్పయ్య తీవ్ర మనోవేధనకు గురై భార్య మృతదేహన్ని చూసి అక్కడికక్కడే మృతిచెందాడు. ఒకేసారి భార్యాభర్తలిద్దరు మృతిచెందటంతో చంద్రుపట్లలో విషాదచాయలు అలుముకున్నాయి. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్త చేస్తూ సానుభూతి తెలిపారు. కుమారుడు రాయల కృష్ణయ్య, మనుమళ్ళు రాయల సాయిబాబు, రాయల పుల్లారావు, రాయల రమేష్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ భాస్కర్, ఫీల్డ్ ఆఫీసర్ శేషారెడ్డి, వల్లభనేని శ్రీనివాసరావు, వల్లభనేని రవి, దొడ్డపనేని రవి, పైళ్ళ రాధాకృష్ణ, పైళ్ళ విశ్వనాధం, పైళ్ళ రామారావు, పైళ్ళ థామస్ తదితరులున్నారు.

# అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండండీ

## సత్తుపల్లి శివారు భూములు పరిశీలించిన డీఎఫ్‌ఓ, ఎమ్మెల్యే





**సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పరిధిలో ఉన్న అటవీ భూములను అక్రమణలకు గురి కాకుండా అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని

ఆ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు. శనివారం పట్టణంలో ఖమ్మం డిఎఫ్‌వో సిద్దార్ధ విక్రమ్ సింగ్‌తో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పట్టణ శివారులోని వెంగళరావునగర్, విరాట్‌నగర్, ద్వారకాపూడి, కాలనీల వైపు విస్తరించి ఉన్న అటవీ భూములను భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇట్టి భూములను వినియోగించుకోవాలని ఇట్టి భూములను పరిశీలించి అధికారులకు వివరించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా విస్తరించడం దృష్ట్యా దీనికి వెనుక ఉన్న అటవీ భూమిని ప్రభుత్వ ఆస్పత్రికి కేటాయించాలని డీఎఫ్‌ఓకు సూచించారు. ద్వారకాపూరి కాలనీ, విరాట్‌నగర్ ప్రాంతంలో ఇండ్లకు ఆనుకొన ఎత్తైన జామాయిల్ చెట్లను తీసేసి సరిహద్దులు గుర్తించి పెన్సింగ్ వేయాలని అ ధికారులకు సూచించారు. అదే విధంగా సింగరేణి క్వాటర్స్ వెనుక రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు రహదారులు నిర్మించేందుకు అనుమతులివ్వాలని, స్థానిక జ్యోతి నిలయం స్కూల్ పక్కన రూ 5 కోట్లుతో నిర్మించ తలపెట్టిన మినీ స్టేడియంకు స్థలాన్ని ఇవ్వాలని, డీఎఫ్ఎ విక్రమ్ సింగ్‌ను కోరారు. అ దే విధంగా మండల పరిధిలోని కిష్టారం, చెరుకుపల్లి గ్రామాల మధ్య సత్తెమ్మ గుడికి అనుమతులు ఇవ్వాలని, ఎన్టీఆర్ నగర్ ఫారెస్ట్ అర్బన్ పార్కులో భాగమై ఉన్న ఫారెస్ట్ భూమిని ముస్లీంల ఈద్గాకు ఇవ్వాలని అన్నారు. ఇటీవల గౌడ సంఘం నాయకులు తాటి ఎత్తు చెట్లు కావాలని కోరారని, వచ్చే హరితాహారంలో భాగంగా అటవీ ప్రాంతంలోని ఖాళీ స్థలాలు, రహదారుల వెంట తాటి చెట్ల నాటేందుకు అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే అటవీశాఖ అధికారులను కోరారు. పైన తెలిపిన భూములను ప్రజా అ వసరాల దృష్ట్యా సంబంధిత శాఖ అధికారులతో సింగరేణి గెస్ట్‌హౌస్‌లో కార్యాచరణ రూపొందించేందుకు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, ఎఫ్‌డివో మంజుల, తహసీలాస్దర్ యోగేశ్వరరావు, జేవీఆర్ పీవో వెంకటాచారి, నీటిపారుదలశాఖ ఈఈ, ఇఇ మరియు డీఈలు శ్రీనివాసరెడ్డి, మరియన్న, మున్సిపల్ కమిషనర్ సుజాత, రేంజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 5కే రన్ విజయవంతం



**సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో

శనివారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కే రన్ విజయవంతమైంది. శనివారం ఉదయం సత్తుపల్లిలోని జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి నియోజకవర్గ ఎన్నికల అధికారి మరియు కల్లూరు ఆర్డీవో అశోక చక్రవర్తి, కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజంల ఆధ్వర్యంలో నా ఓటు నేనే వేసుకుంటా ( ఐ ఓట్ ఫర్ షూర్) అనే నినాదంతో 5కే రన్‌ను నిర్వహించడం జరిగింది. కార్యక్రమం జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి సత్తుపల్లి ప్రధాన రహదారి మీదుగా పాత సెంటర్ వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఓటు పై ప్రజలకు చైతన్యం కల్పిచారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సీఐ జె. మోహన్‌బాబు, తహసీల్దార్ యోగేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఈఓ రాములు, ఆర్ఐల నరేష్, జాన్‌మియా, ఎలక్షన్ సెక్టారు ఆఫీసర్‌లు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

**చంద్రుగొండ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:**

ఇటీవల మండలంలోని తిప్పనపల్లి గ్రామ శ్మశాన వాటికలో జరిగిన రేకులు, ఐరన్ పైపులు దొంగతనం కేసులో నేరస్తుడు చుంచుపల్లి మండలం పెనగడప గ్రామానికి చెందిన మాణిక్యాల నరేష్ అనే వ్యక్తిని చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి అరెస్టు చేశారు. జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చడం జరిగింది. నేరస్తుడి నుంచి శ్మశాన వాటికకు సంబంధించిన రేకులు, ఫైరన్ పైపులు, నేరస్తుడి ఆటోను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

## ఓటు హక్కు విలువైంది: డీఆర్‌డీ నాగిరెడ్డి

**ఆలేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో హక్కు చాలా విలువైందని దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరిపై ఉందని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం విద్యార్థులతో ప్రజలతో ఓటు వినయోగంపై అవగాహన కల్పించేందుకు 5కే రన్ చేపట్టారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవకాశం కల్పించిందని దాన్ని సక్రమ పద్దతిలో వినియో గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటశ్రీనివాస్, ఏఎస్ఐ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఐసీడీఎస్ మున్సిపల్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యాన్ బోల్తా... తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఇల్లెందు రూరల్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:**

మహబూబాబాద్ – ఇల్లెందు ప్రధాన రహదారి అయిన ఒడ్డుగూడెం గ్రామంలో బోల్తా పడి డ్రైవర్, క్లీనర్‌కు పెనుప్రమాదం తృటిలో తప్పినట్లైంది. డ్రైవర్ మద్యం సేవించి వాహనాన్ని నడపటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందనిస్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాన్‌లో సబ్బులు, సర్ఫ్ ప్యాకెట్లు, నిత్యావసర వస్తువులు ఉండటంతో రూ.2 లక్షల నుంచి రూ3. లక్షల వరకు విలువైన సరుకు ధ్వంసమైనట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ సోమశేఖర్‌శర్మ



**తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మండల పరిషత్ అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ సోమశేఖర్ శర్మ శనివారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్నటువంటి తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని, విలువైన సూచనలు చేశారు. అదే విధంగా 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం జీవశాస్త్ర బోధనను పరిశీలించి, పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్న 9వ తరగతి తెలుగు మీడియం దివ్యాంగ విద్యార్థి గొడ్ల నిఖిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల యొక్క పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో మొక్కలు పెంచి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసినందుకు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, మాదినేని నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోండి

### - మధిర జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కార్తీక్



**తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

చట్టాలపై విద్యార్థులు ఇప్పటినుంచే అవగాహన పెంపొందించుకోవాలని మధిర జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కార్తీక్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం. శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవగాహనా లోపంతో కొందరు కేసుల్లో ఇరుక్కుంటారని, మరి కొందరు అత్యుత్సాహంతో కేసులో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకుంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఫోక్సో, ఎన్‌డిపిఎస్ యాక్ట్, సైబర్ నేరాల మీద అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. సురేష్, ఎఎస్సై సాంబశివరావు, కానిస్టేబుల్ బాలాజీ, కళాశాల యాజమాన్యం, జి.పద్మ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఐటిడిఏ ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన పూనెం మల్లూరయ్య అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం బ్రెయిన్ స్టోక్ వచ్చి కోమాల్లో చేరుకోగా కుటుంబసభ్యులు అతడికి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యచికిత్సలు చేయిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి వైద్యం చేయించుకునే ఖర్చులు లేక ఇబ్బందులు పడుతుండగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర ఆధ్వర్యంలో ఆ కుటుంబ సమస్యను భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో పీవో స్పందించి ఐటిడిఏ ద్వారా మల్లూరయ్య వైద్యఖర్చుల నిమిత్తం శనివారం ఆ కుటుంబసభ్యులకు రూ. 25వేలు చెక్కును అందించారు. ఐటిడిఏ అధికారులు చేసిన సహాయానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం గ్రామపెద్దలు పూనెం పెద్దరాంమూర్తి, సొందె మల్లుదొర, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్ ఆధ్వర్యంలో సిబ్బంది కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. ఇటీవల వర్షాలకు కళాశాల చుట్టుపక్కల పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం చేరుకోవడంతో వాటిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై. మల్లికార్జునరావు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్‌కు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకటరావును దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ శనివారం తూరుబాక గ్రామంలోని ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల బొల్లి వెంకటరావుకు గుండెకు శస్త్ర చికిత్స అవ్వడంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడైన వెంకటరావును జడ్పీటీసీ సీతమ్మ పరామర్శించి త్వరగా కోలుకోవాలని దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. శ్రీధర్, జితేంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్‌లో గ్రంధాలయ వారోత్సవాలు

**-పఠనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల సిబ్బంది**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు పఠనోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అపకా శంకర్ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్.ఎం.సీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి సబ్జెక్టుల వారీగా విద్యార్థులతో చదివించడం, రాయించడం కార్యక్రమాలను నిర్వహించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, దారాళంగా చదవడం, రాయడం నేర్పిస్తున్నామని పాఠశాల హెచ్.ఎం. శంకర్ తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో జరిగిన పఠనోత్సవం కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్‌అహ్మద్, సరిత, గ్రామస్తులు కొత్తూరి సీతారామారావు, ఉపాధ్యాయులు బాలాజీ, లక్ష్మణ్, రామకృష్ణ, బాబురావు, కోటేశ్వరి, రజిని, సునీత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం డివిజన్‌లో పలు సమస్యలపై భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం సెక్రటరీ అన్నం సత్తిబాబు ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్‌ని కలిసి మలు సమస్యలపై మెమొరండం ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన ఆర్డిఓ మంగీలాల్ అన్ని సమస్యలపై త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కంభంపాటి రామ, రుద్రయ్య, శ్యామల, కొండ రెడ్డి, లక్ష్మణ్, చైతన్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఎంపీడీవోకు సన్మానం

**-దుమ్ముగూడెం ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి**

**-సర్పంచ్‌లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ఉత్తమ ఎంపీవోగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో జీ.ముత్యాలరావును దుమ్ముగూడెం మండల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ముత్యాలరావును శాలువాతో సన్మానించి సర్పంచ్‌లు పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. రాష్ట్ర స్థాయిలో దుమ్ముగూడెం మండల పేరు ప్రతిష్టలు నిలబెట్టారని, మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా కృషి చేయాలని వారు ఆకాంక్షిస్తూ రాష్ట్ర స్థాయి ప్రశంసాపత్రాన్ని అందుకున్నందుకు ముత్యాలరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సోడి జ్యోతి, మిడియం జయ, తెల్లం వరలక్ష్మి, కారం జయ, సుమిత్ర, వర్సా చిన్నారావు, సీతారామయ్య, నాగేంద్రబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైసింహా, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళపై చిత్రహింసలు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవోకు ఫిర్యాదు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



77వ స్వాతంత్ర్యం దినోత్సవం రోజున హైద్రాబాద్‌లోని ఎల్.బీ.నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఒక గిరిజన మహిళపై పోలీసులు రాత్రంతా పోలీసు స్టేషన్‌లో ఉంచి చిత్రహింసలకు గురి చేసి థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై చఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నాయకులు ఉబ్బా వేణుబాబు, కే.విజయకుమార్, దుమ్ముగూడెం యూత్ కాంగ్రెస్ నాయకుడు సోడి చంటిబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని ఐటిడిఏ పీవో కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఒక మహిళ అని చూడకుండా పోలీసులు చేసిన నిర్వాహకాన్ని ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఖండిస్తుందని, యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునేలా మణిపూర్ తరహాలో హైద్రాబాద్ నడిబొడ్డున ఈ దారుణం జరగడం అన్యాయమని వారు ప్రశ్నించారు. ఆదివాసీ గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసు అధికారులు, పోలీసులపై చర్యలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీ.సతీష్, గుమ్మడి శ్రీనివాస్, సాగర్, వెంకటేష్, భాస్కరరావు, రవి, కే.వేణుబాబు, కే.యేసుబాబు, గోపి, కే.వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎస్ఎంల సమస్యలను పరిష్కరించాలి

**-4వ రోజు సమ్మెను ప్రారంభించిన సిపిఐ పట్టణ కార్యదర్శి సునీల్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4500 మంది రెండవ ఏఎన్ఎంలు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న శిబిరాన్ని శనివారం భద్రాచలంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్ కుమార్ ప్రారంభించారు. అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా వెలకట్టలేని సేవలను అందిస్తున్న రెండవ ఏఎన్ఎం సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే రెండో ఎఎన్ఎంలను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని ప్రారభించే ఏఐటియూసి నాయకులు బల్ల సాయికుమార్, మారెడ్డి శివాజి, లంకపల్లి విశ్వనాథ్, బత్తుల నరసిహులంలు, ఎస్ వి వి ఎస్ నాయుడు, జక్కం గోపి, చాడా శోభన్‌బాబు, అయినాల రాఆమకృష్ణ మరియు రెండవ ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ .. అందుబాటులో లేక ప్రజలు అవస్థలు

**-సర్టిఫికేట్‌ల జారీలో జాప్యంతో విద్యార్ధులు ఆందోళన -సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నామని ప్రజలు గగ్గోలు**

**-భూ రిజిస్ట్రేషన్‌లు జరగక కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న రైతులు**

*ఎర్రుపాలెం,ఆగష్టు19, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో కీలక అధికారిగా ఉన్న తహసిల్దార్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సుమారు 15 రోజులుగా కార్యాలయానికి అందుబాటులో లేకపోవడంతో ఇటు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు, అటు సర్టిఫికేట్ కోసం విద్యార్ధులు, భూముల రిజిస్ట్రేషన్‌ల కోసం ప్రజలు పడుతున్న







అవస్థలు అంతా ఇంతా కాదు. ఇటీవల బీసీ రుణాలు, గృహలక్ష్మీ ధరఖాస్తులకు అతి తక్కువ వ్యవధిని కేటాయిస్తూ అర్హత గల వారు ధరఖాస్తు చేసుకోమని ప్రభుత్వం కేటాయించడంతో అట్టి సంక్షేమ పథకాలకు అవసరమైన లబ్ధిదారులు వేలాది సంఖ్యలో ఆదాయ, నివాస, కుల ధృవీకరణ పత్రాల కొరకు మీసేవాలలో ధరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి ధరఖాస్తు చేసుకున్న ప్రజలకు సర్టిఫికేట్‌ల కోసం కార్యాలయం వద్ద ప్రదక్షణలు చేస్తూ తహసిల్దార్ ఎప్పుడు వస్తారా .. ఎప్పుడు సర్టిఫికేట్ ఇస్తారా .. ఎప్పుడు సంక్షేమ పథకాలకు ధరఖాస్తు చేసుకుందామా అని రాత్రింపగళ్ళు వందలాది మంది కుటుంబాలు కళ్ళు కాయలు కాసేటట్లు ఎదురుచూశారు. వీరి ఆవేదన చూసిన తహసిల్దార్ కార్యాలయ కింది స్థాయి సిబ్బంది సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో అసలు అధికారే అందుబాటులో లేనప్పుడు మేము ఏమి చేయగలుగుతామని మొఖం చాటేసిన రోజులు ఉన్నాయి. అంతేకాకుండా ఈ మండలం రాష్ట్ర సరిహద్దులో ఉండడం వలన భూములు కొన్నా .. రైతులు రిజిస్ట్రేషన్‌కు వచ్చినా ఫలితం లేకుండా పోతుంది. ప్రధానంగా సర్టిఫికేట్లు ప్రక్రియతో పాటు భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వం దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ లాంటి ప్రభుత్వ పథకాలకై అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులను ఆహ్వానించింది. దీంతో ప్రతి నిత్యం, రైతులు, ధరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఎన్నికల సమయం కావడంతో స్థానిక అధికారులు సైతం అందుబాటులో లేకపోవడంతో రాజకీయ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ తహసిల్దార్‌గా రెగ్యులర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉషాశారద ప్రతిరోజు



ఉన్నతాధికారులతో సమావేశం అంటూ .. ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. గతంలో పనిచేసిన అధికారి ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉండేవారని, ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి సమయపాలన పాటించకపోవడంతో క్రింది స్థాయి అదికారులు ఎవ్వరూ అందుబాటులో ఉండడం లేదని, ఇప్పటికైనా పై అధికారులు దృష్టి సారించి ప్రజలు అవసరాలు తీర్చేందుకు పనిచేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.




## సిఎం కెసిఆర్ వి ఆర్భాటాల హామీలే తప్ప ఆచరణశూన్యం



*మధిర,ఆగష్టు19ప్రభాతవార్త*

రాష్ట్రంలో అధికారంలో ఉండి పదేళ్ళుగా పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేద,బడుగు,బలహీనవర్గాలకు,యువతకు, రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలుచేసింది గోరంత ప్రచారాలు కొండంతగా మారాయని కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శించారు. శనివారం మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో గ్రామసర్పంచ్ నిడమానూరుసంధ్య,మండల నాయకుడు వంశీకృష్ణల ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌మాట్లాడుతూ రైతులకు రుణమాఫీని చేయకుండా ఐదేళ్ళు కాలయాపన చేసిన కెసిఆర్ ఎన్నికల స్టంట్‌గా మాఫీ ప్రకటన చేసారన్నారు. ఈహామీ కూడా ఇప్పటివరకు అమలుకాలేదన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానున్నదని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మధిరలో బిఆర్ఎస్‌దే ప్రభంజనం

**-కష్టకాలంలో కానరాని ఎమ్మెల్యే అవసరమా -'మధిర'ఎస్సీకాలనీలో చేరిన పలు కుటుంబాలు- పాల్గొన్న 'లింగాల' కొండబాల**

*మధిర,ఆగష్టు19ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ మూడోసారి ప్రభుత్వాన్ని చేపట్టనున్నదని, మధిరలోకూడా గులాబీ జెండా ప్రభంజనం సృష్టించనున్నదని రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీలోని 11.12 వార్డుల పరిధిలోని పలు కుటుంబాలు స్థానిక కౌన్సిలర్ గద్దలమాధురి నేతృత్వంలో లింగాల,కొండబాలల సమక్ష్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పట్టణంలోని హైకేర్ హాస్పటల్ నుండి వేధిక వరకు నాయకులకు స్వాగతం పలికి ర్యాలీగా బాణాసంచా కాల్చుతూ వేధికవరకు తోడ్కొని వెళ్ళారు. ఉత్సాహకర వాతావరణంలో జరిగిన ఈకార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పిన వారు అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుచేస్తూ అన్నివర్గాల ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దేశంలోనే అభివృద్ధిలో పోటీపడుతూ రాష్ట్రంలో సంపదను సృష్టిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధి, మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం



బిఆర్ఎస్ పాలనలోనే జరిగింది, జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించడమే లక్ష్యంగా దళితబంధు,బిసిబందు, మైనార్టీలకు ఆర్థిక చేయూతనిస్తూ, చేతివృత్తులకు ఉపాధికి భరోసాను అందించడం జరుగుతున్నదన్నారు. మధిర ప్రజలు గెలిపించిన శాసనసభ్యుడు ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఎప్పుడూ అందుబాటులో ఉండి కనీసం పలుకరించిన సందర్భాలు లేవని, వారి పార్టీ కార్యకర్తలకు కూడా ఆయన కనిపించని పరిస్థితి ఉన్నదని, గెలిపించిన ప్రజలను మరిచి పదవుల ఆధిపత్యం కోసం పాకులాడుతున్న ఎమ్మెల్యే మనకు అవసరమా అని వారు స్థానిక ప్రజలను అడగడంతో 'లేదు...వద్దంటూ' స్పందించడం కనిపించింది. బిఆర్ఎస్‌పార్టీ అంటే పేద, బడుగు, బలహీనవర్గాలకు, మైనార్టీలకు భరోసా అన్నారు. ప్రతిఒక్క కార్యకర్త నాయకుడు పార్టీకి అండగా నిలిచి, మధిరలో గులాబీ జెండాను ఎగురవేసేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు గద్దలనాని, గద్దలరాజా, నాగేశ్వరరావులతో పాటు పార్టీ మండల,పట్టణ బాద్యులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 22న జాజిరెడ్డిగూడెంలో సోమయ్య శాస్త్రి సంతాప సభ

*జాజిరెడ్డిగూడెం 19 ప్రభాతవార్త*

జాజిరెడ్డిగూడెంలో ఈ నెల 22న గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన మోత్కూరి సోమయ్య శాస్త్రి సంతాప సభ నిర్వహిస్నున్నట్లు జాజిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో నివాళులర్పించి సంతాప సభ ఏర్పాటు చేయనున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్నున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, బంధువులు, ఆత్మీయులు హాజరుకావాలని కోరారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

*జ మేళ్ళచెరువు ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం జరిగిన మండలస్థాయి బిఆర్ఎస్ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపలి ్ల శంకరరెడ్డి, సూరిశెట్టి బసవయ్య మాట్లాడుతూ ఈనెల 20న సూర్యాపేటలో జరుగు ప్రగతినివేదన సభలో మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లి ముఖ్యమంత్రి సభలో పాల్గొని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బోగాల బాలవెంకటరెడ్డి, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, షేక్ ఇ మ్రాన్, కాకునూరు శంభిరెడ్డి, ముడెం రామలింగారెడ్డి, వర్రా వెంకటరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది స్థానికంగా ఉండి ప్రజలకు సేవలందించాలి

*జ మేళ్ళచెరువు ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను శనివారం డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్‌వో మాట్లాడుతూ అన్నిస్థాయిల్లో ఉన్న ప్రభుత్వ వైద్యసిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని, గ్రామీణ ప్రజలకు స క్రమంగా వైద్య సేవలు అందించాలన్నారు. స్థానికంగా నివాసం ఉండకుండా దూరప్రాంతాల్లోఉంటూ తమ బాధ్యతల పట్ల నిర్లక్ష్య వెఖరి అవలబిస్తున్న వైద్య సిబ్బందిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని హెచ ్చరించారు. ఈ కార్య క్రమాలలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నజియా, మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్‌నాయక్‌తోపాటు వైద్యసిబ ్బంది పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులస్తులకు గొడుగులు పంపిణీ

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని స్టేషన్‌రోడ్, పోస్ట్ఆఫీస్ చౌరస్తా జేపిఎస్ రోడ్డు చౌరస్తాలో రోడ్డుమీదే తమ కుటుంబాల అవసరాల కోసం కురుస్తున్న వర్షాలు సైతం లెక్కచేయకుండా వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులను చూసి చలించిపోయి తన వంతు సహాయంగా మంత్రి కేటీఆర్ పేరుతో కూడిన గొడుగులను చిరువ్యాపారస్తులకు పంపిణి చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, అభిలాష్, కార్తిక్, శ్రావణ్, సంజయ్, మట్టెవాడ కుమార్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్‌ను కలిసిన పాల్వంచ పట్టణ ఎస్సై రాము



పాల్వంచ క్రైం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావును పాల్వంచ పట్టణ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.రాము శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రైటర్‌బస్తీలోని విప్ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ విప్‌ను కలిసి మొక్కను అందజేశారు.

## మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా నునావత్ రవి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఉపాధ్యక్షుడిగా నునావత్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో ఆయన ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... పార్టీలో తాను చేస్తున్న కార్యక్రమాలు, పార్టీ పటిష్టత కోసం తాను పడుతున్న కృషిని గుర్తించి తనకు పదవిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చర్చల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



రెండో ఏఎన్ఎంల ప్రధాన డిమాండ్డైన క్రమబద్ధీకరణ అంశాలపై స్పష్టత ఇవ్వకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తగదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల విశ్వనాథం అన్నారు. రెండో ఏఎన్ఎంలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె నిరసన శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. రెండుసార్లు యూనియన్, ఉద్యోగ ప్రతినిధులతో చర్చలు జరిపిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రమబద్ధీకరణ డిమాండ్‌పై ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, సిబ్బంది ఎండీ సజ్జుబేగం, బానోత్ ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాల నాగమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను శనివారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావుతోపాటు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు శనివారం కలిశారు. మణుగూరు ఏరియాలో 134 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాజీపేట కృష్ణ, ఏరియా వైస్ ప్రసిడెంట్ శనిగరపు కుమారస్వామి, సెక్రటరీ గంగాధర్, షద్రక్‌బాబు, కొండగొర్ల వెంకటేశ్వర్లు, తక్కర్ల రాములు, పుసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేబీ బర్త్‌డే... డాడీ డెత్‌డే..

- 'కొండ' కుటుంబానికి చుట్టుముట్టిన విషాదఛాయలు
- వరుస మరణాలతో మనోవేదనకు గురైన కుటుంబం
- దు:ఖ సాగరంలో ఇందిరానగర్

చంద్రుగొండ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

"ఎంతో కాలం నుంచి నోములు... వత్రాలు చేసుకుంటే కానీ ఫలించిందొక సంతానం.. అలాంటి సంతానానికి మొదటి పుట్టిన రోజు వస్తే అది ఏ రేంజ్‌లో ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే కదా... అలాంటిదే ఓ సంఘటన గుండెల్ని పిండి చేసేంత చోటు చేసుకుంది... వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం ఇందిరనగర్ గ్రామానికి చెందిన కొండ వెంకటేశ్వరరావు, సంధ్య అనే దంపతులు వివాహమై 8 ఏళ్లు గడిచింది. సంతానం కోసం వారు పడిన పాట్లు అంతా ఇంతా కావు... వారు పూజలు, వ్రతాలు, నోములు... ఎవరు ఏది చెబితే తల దించుకొని శిరసా వహించారు. అప్పుడు కానీ వారికి ఆడబిడ్డ పుట్టింది. అలాంటి సమయంలో వారికి కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. ఈ మధుర క్షణాలతో వారు ఒక ఏడాది గడిపారు. ఈ క్రమంలో ఆ తల్లిదండ్రులు తొలి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆశించారు. అదే ఆసక్తితో ఏర్పాట్లు చేశారు. వారు అనుకున్న విధంగానే ముద్దుల కూతురు... గారాల పట్టి బర్త్‌డే ఘనంగా గురువారం జరుపుకున్నారు. కానీ ఆ చిన్నారి ఆ కుటుంబం ఆనుకొని సంఘటన చోటు చేసుకుంటుందని కలలో కూడా ఊహించలేదు. శుక్రవారం బర్త్‌డే పార్టీ నుంచి ఇంకా తేరుకొని ముందే ఒక్కసారి పిడుగు పడ్డట్టుగా కొండా



వెంకటేశ్వరరావుకు గుండెపోటు వచ్చింది. హడావిడిగా జిల్లాకేంద్రమైన కొత్తగూడెంకు హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వరరావు మృతితో ఇందిరానగర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి....

కుటుంబ సభ్యులు, బందువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... ఇందిరానగర్ గ్రామానికి చెందిన కొండా సైదులు, భద్రమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ముగ్గురికి పెళ్లిళ్ల జరిగాయి. ఆ తర్వాత కొండా కుటుంబంలో అన్ని కష్టాలే నేటికీ ఆ కుటుంబ కష్టాలు అంతా ఇంతకాదు... పెద్ద కుమారుడుకు ఇదనదరు పిల్లలు పుట్టారు. మొదట సంతానంగా బాబు పుట్టి మూడు రోజులకే మృతి చెందడం తర్వాత పాప పుట్టి ఐదు సంవత్సరాలు నిండకముందే ఐదేళ్ల క్రితం విష జ్వరాలతో మృతి చెందారు. అప్పటికే తన కళ్లముందే మనవడు మనుమరాలు మృతి చెందడం రెండవ కుమారుడు వెంకటేశ్వరరావుకు 8 ఏళ్లు గడిచిన సంతానం కలగక పోవడం మనోవేదనకు గురై కొండా సైదులు అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు తెలుస్తుంది. ఆ కుటుంబం మరింత కష్టాల్లోకి వెళ్లింది. దీంతో ఏ దేవుడు కరుణించాడో ఎనిమిదేళ్ల తర్వాత కొండా వెంకటేశ్వరరావు సంధ్య దంపతులకు పండండి ఆడబిడ్డ పుట్టింది. అప్పటికే ఆ కుటుంబంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో ఉన్న ఒక్కగానొక్క పాప కావడంతో అల్లారు ముద్దుగా చూసుకుంటూ ఆ కుటుంబంలో గురువారం పాప మొదటి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులతో పాటు బందువులతో కలిసి జరుపుకున్నారు. యజమాని కొండ వెంకటేశ్వరరావుకు శుక్రవారం గుండెపోటు రావడంతో మృతి చెందడం, అంతకు ముందురోజే తన గారాలపట్టి పాప పుట్టినరోజు వేడుకల్లో అందరినీ ఆప్యాయంగా పలకరించిన వెంకటేశ్వరరావు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన వార్త విన్న ప్రతీ ఒక్కరు చలించిపోయారు. కొండ కుటుంబంలో అన్ని కష్టాలే... అప్పటికే వెంకటేశ్వరరావు తండ్రితో పాటు సోదరుడు నరసింహారావు ఇద్దరు పిల్లలు మృతి చెంది పుట్టెడు దు:ఖంలో ఉన్నతన సోదరుడు శుక్రవారం వెంకటేశ్వరరావు కూడా మృతితో ఆ కుటుంబంలో మిగిలినది అన్నా వదిన, అమ్మ, మృతుడి భార్య సంధ్య, పానే మిగిలారు. ఆ కుటుంబం ఆర్థిక బాధలతో సతమతమై కుటుంబ పోషణకు పెద్ద కుమారుడు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. మృతుడు వెంకటేశ్వరరావు రిక్షాను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఉన్నట్టుండి కుటుంబానికి పెద్ద దిక్కు అయిన వెంకటేశ్వరరావు మీతి చెందడం అంతకు ముందు రోజే పాప పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మృతుడి భార్య సంధ్య రోధిస్తున్న తీరునుచూసిన వారంతా కంటతడి పెట్టారు. ప్రభుత్వమే ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వివిధ పార్టీల నాయకులు కోరుకుంటున్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

-సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :



సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి అన్నారు. వారు శనివారం మణుగూరు మండల కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంల దీక్షా శిబిరం సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎంలను అనేక పనులకు ఉపయోగించుకుంటూ పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తక్షణమే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, ఎస్‌కే సర్వర్, సోందె కుటుంబరావు, మంగి వీరయ్య, ఎస్వీ నాయుడు, ఇందిర, సుమలత, సంధ్య, ఉషారాణి, సుజాత, శాంతకుమారి, పార్వతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్ కూనవరం రోడ్ నందు భద్రాచలం మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోపియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలంలో గల ముగ్గురు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కి సన్మానం చేశారు. 26 మంది మండల సభ్యులకు డ్రా పద్ధతిన ఒక్కొక్క సభ్యునకు రూ.10వేల లోన్ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కుటుంబ బిఆర్ఎస్ తరుపున గత సంవత్సరం చనిపోయిన మండల ఫోటోగ్రాఫర్ కటకం మన్మోహన్ కుటుంబానికి ప్రతిసంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇద్దరు పిల్లలకు విడివిడిగా రూ.5వేలు రాష్ట్ర సంగం తరుపున రూ.10వేల అందజేశారు. అనాధ వృద్ధాశ్రమంలోను, కహోల్ అనాధ పిల్లల ఆశ్రమంలోను మరియు చనిపోయిన మన్మోహన్ కుటుంబానిక తల ఒక రైస్ బ్యాగ్ ఇవ్వటం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు షరీఫ్, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు వేంకటపతి రాజు, జిల్లా మాజీ కోశాధికారి మరియు మండల్ గౌరవ సలహాదారుడు ఇజ్జాడ మోహన్ జోగారావు, జిల్లా వ్యవస్థాపక సభ్యులు మరియు మండల్ గౌరవ సలహాదారుడు శోభన్‌బాబు, మరియు మండల అధ్యక్షులు కణితి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలం మంగరాజు, కోశాధికారి పూనెం సురేష్, రెగుముడి భాస్కర్, అశోక్, సత్యవతి, కళ్యాణ్, జానీ, ప్రశాంత్ మరియు మండల సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన వట్టికొండ, పెద్దమళ్ల



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:* నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల రైతు సంఘం కన్వీనర్లుగా వట్టికొండ సాంబశివరావు, పెద్దమళ్ల నరేందర్‌లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో వందలాది మంది అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య బాధ్యత తీసుకున్నారు. పదవీ బాధ్యతలకు ముందు వనమా నాయకత్వంలో భారీ ర్యాలీ జరిగింది. ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రతినిధులు పదవులకు వన్నె తేవాలని అన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేయాలని, నియోజకవర్గానికి రైతాంగం గురించి వట్టికొండ, పెద్దమళ్ల తీవ్ర కృషి చేయాలని అన్నారు. ప్రతిపక్షాలను ఎదుర్కొని పనిచేయాలని, ఈ నాలుగు నెలలు కష్టపడండి.. మరలా ఐదు సంవత్సరాలు మీ కోసం పనిచేస్తానని అన్నారు. వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సీనియర్ నాయకుడు తాళ్లూరు వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఎంపీపీలు భూక్యా సోనా, బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లకు రెగ్యులర్ చేయడానికి టీబీజీకేఎస్ ప్రత్యేక కృషి

**- యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించిన కల్వకుంట్ల కవిత**



*కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థలో పనిచేస్తున్న బదిలీ వర్కర్లకు రెగ్యులర్ చేయడానికి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవ తీసుకొని యాజమాన్యంతో మట్లాడి ఒప్పించడం జరిగిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో కొలువులో చేరి 31 డిసెంబర్ 2022 వరకు అండర్ గ్రౌండ్‌లో 190 మస్టర్లు, సర్ఫేస్‌లో 240 మస్టర్లు ఉన్న యువ కార్మికులకు సెప్టెంబర్ 1 నుంచి జనరల్ మజ్దూర్‌గా పదోన్నతులు కల్పిస్తున్నట్లు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడమైందని, టీబీజీకేఎస్ గెలిచినప్పటి నుంచి బదిలీ వర్కర్లకు 190/240 మస్టర్లు పూర్తి అయిన వెంటనే జనరల్ మజ్దూర్ పదోన్నతులు ఇప్పిస్తున్నందున యువ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘాలు అండర్ గ్రౌండ్ బదిలీ వర్కర్‌కు జనరల్ మజ్దూర్ పదోన్నతి ఇప్పించాలంటే ఇప్పిస్తున్నందున యువ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



*ములకలపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :* ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల పరిధిలోని జగన్నాధ పురంలోని రాము స్టూడియోలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ హాజరై ఫోటోగ్రాఫర్లతో కలిసి కేక్‌ను కట్‌చేశారు. అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్‌రే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళని, మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని అన్నారు. ప్రస్తుతం ఫోటోగ్రఫీ వృత్తి జీవనోపాధి కష్టంగా మారిందని, ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు రాము, సత్తిబాబు, శ్రీను, చీపు నాగేశ్వరరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో త్రిశూల పూజలు



*పాల్వంచ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:* పాత పాల్వంచలోని గడియకట్టలో ఉన్న శ్రీమైసమ్మతల్లి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిశూలానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పూజారులు సుమాన్ శాస్త్రీ, పవన్ శాస్త్రీల ఆధ్వర్యంలో త్రిశూలానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతనంగా చేయించిన త్రిశూలానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతనంగా చేయించిన మంగళసూత్రాలను అలంకరించారు. త్రిశూలాన్ని పాత పాల్వంచ పుర వీధుల్లో ఊరేగించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు.

# ఇంటింటా ప్రభుత్వ పథకాలు

**-రూ.5కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం**

**-ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



*ములకలపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :* తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం ములకలపల్లిలో రూ. 5కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం హమాలీల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతుందని, ఏ గ్రామానికి వెళ్లినా తారు రోడ్లతో పాటు సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయని, కొన్నిచోట్ల మిగిలి ఉన్న రోడ్లను సైతం త్వరలో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయని, ఏ ఇంటికి వెళ్లినా ఏదో ఒక రూపంలో ప్రజలు ప్రభుత్వ పథకం పొందారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా సేవలందించిన తనను ఆదరించాలని కోరారు. నల్లమూడిలో ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో నందమూరి సురేష్ నివాసంలో నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి మండల సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. తొలుత సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మెచ్చా మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, సర్పంచ్‌లు కారం సుధీర్, బీబినేని భద్రం, కీసర శ్రీనివాస్, గడ్డం భవానీ, కుంజా నాగమణి, సున్నం సుశీల, వాడే నాగరాజు, రాజేష్, నాయకులు పామర్తి వెంకటేశ్వర్లు, కోమళ్ల దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, మంగపతి, కొండ్రు సుందర్‌రావు, రాజారావు, అమర్‌నాథ్, బిక్కుమళ్ల సుధాకర్, నందమూరి సురేష్ పాల్గొన్నారు.




## వాహనదారులు ఉచిత నంబర్ ప్లేట్ల ఏర్పాటును సద్వినియోగం చేసుకోవాలి

**- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*



నంబర్‌ప్లేట్లు లేని వాహనాలపై కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు శనివారం సుమారు 50 వాహనాలను పట్టుకొని వాహనదారులు స్వయంగా నంబర్ ప్లేట్ తెచ్చి వాహనానికి బిగించేలా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. యజమానులు, అసలు నంబర్ ప్లేట్ వాడకపోవడానికి చెప్తున్న కారణాల్లో వాస్తవం ఎంత ఉందనే విషయంపై దృష్టి పెట్టారు. గత 15 రోజులు కొత్తగూడెంలో నంబర్ ప్లేట్‌లేని వాహనాలు, ట్యాంపరింగ్ నంబర్ కలిగిన వాహనాలు, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా తాత్కాలిక నంబర్‌తో తిరుగుతున్న వాహనాలను బండ్లను తన సిబ్బందితో కలిసి సీజ్ చేయడం జరిగింది.

**-రేపు నంబర్ ప్లేట్లు ఉచితంగా అందిస్తాం :** కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రేపు అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నంబర్ ప్లేట్ లేని టూ, త్రీ, ఫోర్ వాహనాలకు ఉచితంగా నంబర్ ప్లేట్లను అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## మేవా జిల్లా చైర్మన్‌గా సయ్యద్ ఆలీ



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (మేవా) కొత్తగూడెం జిల్లా చైర్మన్‌గా సింగరేణిలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన సయ్యద్ ఆలీని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర శాఖ శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఆలీ సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పనిచేసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు . తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన నియామకం పట్ల కాలం నాగభూషణం, వెంకటస్వామి, బిక్షపతి, రఫీక్ అహ్మద్, యూసుఫ్ ఖాన్, అబ్దుల్ ఘని, సయ్యద్ మొయినుద్దీన్, మహ్మద్ హసీం పాషా, మహ్మద్ ఖాసీం, మహ్మద్‌షబ్బీర్ అహ్మద్, ఫయాజ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలుకై బీసీ నాయకుల సమావేశం



*సుజాతనగర్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:* గాంధీభవన్‌లో సీనియర్ బీసీ నాయకులు కత్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ నరుంచి టిక్కెట్ ఆశిస్తున్న ఎమ్మెల్యే ఆశావాహులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో ముందుగానే పీసీసీ స్పష్టం చేయాలని బీసీలకు కేటాయించిన సీట్లలో బీసీ అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలనే డిమాండ్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

## మూడు రోజుల్లో ఆసరా పింఛన్ల దరఖాస్తుల విచారణ ప్రక్రియను పూర్తి చేయాలి: కలెక్టర్



కొత్తగూడెం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:
మూడు రోజుల్లో ఆసరా పింఛన్ల దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కార్యాలయం నుంచి ఆసరా పింఛన్లు, గృహలక్ష్మీ దరఖాస్తులు పరిశీలన, ఆన్‌లైన్ ప్రక్రియ, సోషల్ వెల్ఫేర్ ఇంటి పట్టాలు పంపిణీ విచారణ, జీవో నంబర్ 76 పోడు పట్టాదారులకు రైతుబంధు నిధులు మంజూరు తదితర అంశాలపై డీఆర్‌డీవో, జెడ్పీ, డీపీవో, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆసరా పింఛన్ల మంజూరుకు వచ్చిన ధరఖాస్తులు విచారణ పూర్తి చేసి ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గృహలక్ష్మీ పథకానికి 86,773 ధరఖాస్తులు రాగా శుక్రవారం వరకు 62 వేల ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి అయినట్లు చెప్పారు. మిగిలిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసి ధృవీకరణ నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన..5కె రన్.

మణుగూరు రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో శనివారం ఓటర్లను చైతన్య పరిచే విధంగా,ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ..5కె రన్ కార్యక్రమాన్ని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ప్రారంభించారు. ఈ 5కె రన్ హనుమాన్ టెంపుల్ నుండి సురక్షాబస్టాండ్ వరకు నిర్వహించారు. కేవలం రన్ నే కాకుండా ఎన్నికల ప్రాముఖ్యత, ఖచ్చితంగా ఓటు వేయాలని,ఓటు హక్కు వినియోగంపై ఓటర్లలో అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసేలా చైతన్య పరిచారు. ఈ రన్‌లో అశ్వాపురం తహశీల్దార్ రమాదేవి, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,రెవిన్యూ అధికారులు,మున్సిపల్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## కుల వృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

### -ఈ నెల 21న కుల వృత్తుల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ
### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 ః
అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కుల వృత్తులకు అత్యధిక ప్రోత్సాహం అందజేస్తుందని సీఎం కేసీఆర్ బీసీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 21న మణుగూరు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు పినపాక నియోజకవర్గంలోని 300 మంది బీసీ కుల వృత్తులు చేస్తున్న లబ్ధిదారులకు పూర్తి స్థాయి సబ్సిడీతో లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బాంధవుడని కుల వృత్తులను అన్ని రకాలుగా ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. ఎక్కడా లేని విధంగా బీసీల కోసం చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఈ నెల 22న ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు

### -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 ః
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 22న సింగరేణి ఆధ్వర్యంలో ఆయుర్వే వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మాత రీసర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యాలయంకు చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. మణుగూరు ఏరియా సీఈఆర్ క్లబ్ నందు ఉచిత వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారని తెలిపారు. అనేక రకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేద మందులు పంపిణీ చేయనున్నారని, ఏరియాలోని సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ మహాసభ బ్రోచర్ ఆవిష్కరణ

### -ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



భద్రాచలం ప్రభాతవార్త:
వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అలుపు ఎరగని పోరాటాలు చేసే ఏకైక జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమేనని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి అన్నారు. ఈనెల 27వ తేదీన చర్ల మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాచలం డివిజన్ మహాసభ బ్రోచర్‌ను హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ ఫంక్షన్‌హాల్‌లో వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వేతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలి

### -ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం(పీటీఎం) శనివారం భద్రాచలంలోని జగదీష్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ప్రగతిని తరగతుల వారీగా పరిశీలించడం జరిగింది. తదుపరి తల్లిదండ్రులతో శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, ప్రతి నెల సమావేశానికి హాజరై విద్యార్థుల సర్వేతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచల పట్టణ సిఐ నాగరాజురెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు తల్లిదండ్రులు క్రమశిక్షణ, నైతిక విలువల గురించి తెలుసుకునే లాగా పెంచాలని హితవు పలికారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను సక్రమంగా పాఠశాలకు పంపాలని, ప్రభుత్వం ఇచ్చే సదుపాయాల్ని వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు దోహదపడాలని తెలియజేశారు. ఐటీసీ భద్రాచలం వారి సహకారంతో ఇవ్వబడిన నోటు పుస్తకములను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సిఐ చేతుల మీదుగా అందజేశారు. అతిథిగా విచ్చేసిన సీఐని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతికుమార్, రామకృష్ణ, రమేష్, శ్రీను, విజయ్‌కుమార్, లక్ష్మి, ఆశాలత, మనీషాలు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ 69వ జన్మదిన వేడుకలు భద్రాచలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వివరాలలోకి వెళితే .. భద్రాచలంలోని కూనవరం రోడ్డులో గల ఎన్.టీ.ఆర్ విగ్రహం వద్ద కాసాని జ్ఞానేశ్వర్ జన్మదినం సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ ఈసం శశిధర్ ఆధ్వర్యంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తల నడుమ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పూర్వవైభవాన్ని తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న నిస్వార్థ నాయకుడు జ్ఞానేశ్వర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని భద్రాచల పట్టణంలో సీనియర్ నాయకులు అందరిని కలుపుకొని ముందుకు వెళతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ సీనియర్ మహిళా నాయకురాళ్లు మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు తాతా సీతమ్మ, తాళ్లూరి అనసూర్యమ్మ, భాగ్యలక్ష్మి, కోనేరు గౌతమి, రమణమ్మ, నిమ్మకాయల రాము, ఇంటూరి రాము, మానం సుబ్బారావు, అవిరినేని వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యారంగంపై నిర్లక్ష్యాన్ని వీడకుండా విద్యార్థి సంఘాలపై చీకటి జీవోలతో నిర్బంధాన్ని కొనసాగిస్తే కేసీఆర్ పాలన బంద్ చేస్తామని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ నిర్వేహించడం జరిగింది. ముందుగా భారీ ప్రదర్శనతో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిలదీస్తూ వందలాదిమంది కలెక్టరేట్‌కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద, బడులు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలు కొనసాగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పాతరేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను మూసివేసే కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ విద్యారంగ నిర్లక్ష్యాన్ని బంద్ చేయకపోతే తరువాత విద్యార్థి లోకం కేసీఆర్ ప్రభుత్వాన్ని బంద్ చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్, డివిజన్ నాయకులు వినయ్, కార్తీక్, శ్రీకాంత్, ఉమామహేశ్వరి, గణేష్, సాయి, వంశీ, తరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.






## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉంటాం

### -టిఎన్‌జిఓఎస్ జిల్లా అధ్యక్షులు అప్జల్ హాసన్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉంటామని, వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటామని టిఎన్ జిఓఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే.అప్జల్ హసన్ అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం శనివారం టిఎన్‌జిఓఎస్ భవనంలో జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అన్ని శాఖల్లో ఉన్నారని, అందరూ కష్టపడితేనే ముఖ్యమంత్రి కలలు గన్న బంగారు తెలంగాణ సాకారం అవుతుందని, ప్రతి ఉద్యోగి కూడా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, అప్పుడే మంచి పేరు లభిస్తుందని అన్నారు. త్వరలో జరిగే ఉద్యోగ సంఘాల సమావేశంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.



**-నూతన కమిటీ ఎన్నిక**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బీ.వినోద్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా మొహమ్మద్ అలీ, కార్యవర్గ సభ్యులుగా చందు, శేషు, హరీష్, మున్ని, నిస్సి ఝూన్సీ, యాకూబ్ పాషాలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్‌వీ సాగర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సునీల్‌రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల కోఆర్డినేటర్ ఖాజా మియా, టీఎన్‌జీఓ మాజీ అధ్యక్షులు రంగరాజు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ నాయకులు వి.లక్ష్మణ్, శ్రీధర్, బిందు ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో స్థిరపడుతున్న అనేక రంగాల ప్రముఖ కంపెనీలు

### -క్లాతింగ్ ఎక్సిబిషన్‌ను సందర్శించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల హోటల్ గ్రాండ్ గాయత్రి నందు హైదరాబాద్ ప్రముఖ వస్త్రాలయం కళాధర్ ఉమెన్ క్లాతింగ్ ఎక్సిబిషన్ అండ్ సెల్‌ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఖమ్మం నగరంలో అనేక రంగములలోని ప్రముఖ కంపెనీలు ఖమ్మంలో స్థిరపడుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మన నగరంలో మొట్టమొదటిసారిగా ఈ ఎగ్జిబిషన్ అండ్ సేల్స్‌ను ఖమ్మం ప్రజలు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన చీరలు, అత్యుత్తమ ట్రెండింగ్ డిజైనర్వేర్ సౌకర్యవంతమైన బట్టలు, రెడిమేడ్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయని, ఈ ఎగ్జిబిషన్ ఆగస్టు 19 నుండి 20 వరకు మాత్రమే ఉంటుందని నిర్వహాకులు పవన్ తెలిపారు.

## యస్.బి.ఐ.టి కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త :** సమాజంలో ఖమ్మం యస్.బి.ఐ.టి విద్యార్థులు కళాశాలకు ఉన్న గుర్తింపును ఇనుమండింప జేసి విధంగా భవిష్యత్తులో నడుచుకోవాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఇప్పటి వరకు తమ కళాశాలలో విద్యార్థులకు నేర్పిన క్రమశిక్షణతో మెలుగుతూ సమాజం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ఎం.బి.ఎ 2021 బ్యాచ్ విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజల్వన గావించారు. ఎస్.బి.ఐ.టి కళా శాలను భారత దేశ స్వాతంత్ర్య స్వర్ణో త్సవాలకు గుర్తుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకూ విద్యార్థులకు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తయారు చేసేందుకు నాణ్యమైన విద్యను అందించటంలో ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే ప్రతిసంవత్సరం రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ కళాశాలలో విద్యతో పాటు, బహుళజాతి కంపెనీలతో ప్లేస్మెంట్ లే లక్ష్యంగా శిక్షణ ఇప్పించడం, వాటితో ఒప్పదం కుదుర్చు కోవడం వల్ల కూడా వల్ల కూడా ప్లేస్మెంట్స్ సాధించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులు కళాశాల నుండి బయటకు వెళ్ళాక తల్లిదండ్రులు, గురువులు గర్వించేలా మెల గాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి, ప్రిన్సిపల్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.అమిత్ బింధాజ్, ఎకడమిక డైరెక్టర్స్ గంధం డా.జి. రాజ్ శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా,జి. సుభాష్ చందర్ డా, జె రవీంద్రబాబు, డా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా కమిటీ




**భద్రాచలం, ప్రభాతవార్త:** సుమారు 6 నెలల పాటు అమెరికా న్యూజిలాండ్ విదేశాల పర్యటనకు వెల్లి ఇటీవల హైదరాబాద్ వచ్చిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్యను టిడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలోని ఫంక్షన్ హాల్‌లో ఆయనకు శాలువా కప్పి పూలదండలతో సన్మానించారు. సన్మానించిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన నగర మేయర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** స్థానిక 26వ డివిజన్ సుగ్గుల వారి తోట, రామకృష్ణ నగర్ నందు జరుగుతున్న సిసి డ్రైన్ల నిర్మాణ పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. శివాలయం వీదిలో రాత్రి కట్టడాల డ్రైనేజీను మరమ్మత్తులు చేయిస్తానని స్థాణిక డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మం, డివిజన్ నాయకులు గౌతం బాబా, రామయ్య, హరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, జవాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.




# సంపూర్ణ ఆరోగ్యానికి దేశవాళీ వరి సాగు ఉత్తమం

**-యువ రైతు సతీష్‌ను**

**అభినందించిన ఏడీఏ తాతారావు**

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*

ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలంటే దేశవాళీ వరి సాగు ఉత్తమమని ఏడీఏ తాతారావు తెలిపారు. మండల పరిధిలో బిసువారిగూడెం గ్రామంలో దేశవాళీ వరి సాగు చేస్తున్న మణుగూరు పట్టణానికి చెందిన సతీష్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రైతు సతీష్ బెంగాలీ కూలీలతో నాటు వేస్తున్న పద్ధతిలో రైతులకు ఖర్చు తగ్గడంతోపాటు ఆరోగ్యవంతమైన పిలకలు రావడానికి అస్కారం ఉందని ఆయన తెలిపారు. మానవ జాతిని పట్టి పీడిస్తున్న వైరస్ ప్రభావంతో రోగాల భారిన పడకుండా తమను తాము రక్షించుకునేందుకు నియమాలు పాటించాలని, ముఖ్యంగా మందుల



అవశేషాలు లేకుండా పండిన పంటను మాత్రమే తీసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన మానవ జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుందని ఆయన అన్నారు. రైతు కోడేటి సతీష్ మాట్లాడుతూ దేశవాళీ వరి సాగులో పురుగు మందులు వాడకుండా ద్రవ జీవామృతం, ఘన జీవామృతం వాడుతూ నేల తల్లి ఆరోగ్యం కాపాడటం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా క్రిమీ సంహారక మందులు వాడక పోవడం వల్ల వానపాములు నేలలో పెరిగాయన్నారు. దేశవాళీ వరి సాగు పద్ధతి అవలంభిస్తున్న సతీష్‌ను ఏడీఏ తాతారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు శనివారం రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక, కరకగూడెం, మండలాల ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్ర నాయకులు గునిగంటి సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫొటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫొటోగ్రాఫర్లకి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. పినపాక, కరకగూడెం మండలాల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే పిల్లలు మానవత్వ గుణాన్ని అలవర్చుకోవాలి

**-సిఐ బాలజీ వర ప్రసాద్**

*మణుగూరు రూరల్,ఆగస్టు 19 (ప్రభాతవార్త):*




విదా ర్థి దశ నుండే పిల్లలు,మానవత్వ గుణాన్ని అలవర్చుకోవాలని ఎదుటి వారు ఆపదలో ఉన్నప్పుడు చేయూత నిచ్చి ఆదుకోవాలని మణుగూరు సిఐ.బాలాజీ వర ప్రసాద్ అన్నారు. ప్రపంచ మానవత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఎక్స్‌లెంట్ స్కూల్ పాఠశాల విద్యార్థులు అంబేద్కర్‌లో ఫ్లాష్ మాబ్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిఐ.బాలాజీ వరప్రసాద్,ఎక్స్‌లెంట్ పాఠశాల చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్‌లు మాట్లాడుతూ.. సమాజంలో మానవత్వం కొరవడిందని ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్పందించే వారు లేరన్నారు. ప్రతి మనిషి తప్పక అలవరుకోవలసిన గుణం మానవత్వం అన్నారు. ఈ ప్రదర్శనలో డైరెక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్,ప్రిన్సిపల్ సమీన,నయ్యర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలసిన రేషన్ డీలర్లు

*అశ్వాపురం,ఆగస్టు19,(ప్రభాతవార్త):*



ఇటీవల నూతనంగా భద్రాచలం ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్‌ను శనివారం జిల్లా రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు రామచంద్రాపురం రేషన్‌డీలర్ కొడాలి వెంకటేశ్వరరావు,మల్లెలమడుగు రేషన్‌డీలర్ కమటం అంజయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-ప్రతి కుటుంబానికి అండగా**

**సీఎం కేసీఆర్ పథకాలు**

**-ఎంపీపీ గుమ్మడి గాంధీ**

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మండల పరిధిలోని ఇ.బయ్యారం, సీతంపేట, బొట్టుపల్లి గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డితో కలిసి అందజేశారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని అందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన ఉన్న ఆడపడుచుల తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ వారి కళ్యాణానికి కళ్యాణ లక్ష్మీ పథకం ప్రవేశపెట్టి రూ. ఒక లక్ష 116 కానుకగా ఇచ్చి ఆదుకుంటున్నారని, ఇంత గొప్ప సీఎం దేశంలో మరెక్కడా లేరని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కోరం రజిని, కో-ఆప్షన్ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినిలకు యూనిఫామ్ అందజేసిన కొర్లకుంట

*అశ్వాపురం,ఆగస్టు19,(ప్రభాతవార్త):*

మండలకేంద్రంలోని ఉదయశ్రీ మెడికల్ షాపు యజమాని కొర్లకుంట రాంబాబు తన కూతురు ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పదిమంది పేద విద్యార్థినిలకు పదివేల రూపాయల విలువైన యూనిఫామ్ అందజేశారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి రమేష్‌బాబు,కళాశాల అధ్యాపకుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పట్ల హర్షం

**-ప్రభుత్వ విప్ రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*



ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం పట్ల మణుగూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కలిసి పూల గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*



మణుగూరు మండల కేంద్రంలోని కూనవరం గ్రామంలో నూతనంగా రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సమాజిక వర్గాలకు స్థలాలు కేటాయించిన సీఎం కేసీఆర్ ఎంతో ఆదర్శప్రాయుడు అన్నారు. మణుగూరు మండల కేంద్రంలో రూ.50లక్షల అంచనా వ్యయంతో ఎస్డీఎఫ్ నిధుల ద్వారా అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని మద్దులగూడెం, వెంకటపతినగర్, రాజీవ్‌గాంధీ నగర్ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సర్పంచ్ బచ్చల భారతి, లింగ్యా నాయక్, జానకీ, రాంప్రసాద్, పుష్ప, రవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## యువత చైతన్యం కావాలి... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరు వినియోగించుకోవాలని, యువత చైతన్యం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో 5 కె రన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఓటర్ కార్డులో ఏమైనా పొరపాట్లు ఉంటే కేంద్రాలకు వెళ్లి తప్పులను తొలగించి సరిచేసుకోవాలని తెలిపారు. ఓటర్ నమోదు కేంద్రాలను సోమవారం నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం కింద కార్యకలాపాలు కళాశాలల్లో యువతీ యువకులు తెలుసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఉంటారని వారి దగ్గర ఫాం 6, ఫాం 7, ఫాం 8 ఉంటాయని తెలిపారు. ఫాం 6 ద్వారా ఓటు నమోదు చేసే కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా ఫాం 7 ద్వారా చనిపోయిన, డూప్లికేట్, మైగ్రేటెడ్ ఓటర్స్‌ను తీసివేయడానికి ఉపయోగిస్తారన్నారు. ఫాం 8 ద్వారా ఎపిక్ కార్డులు మార్పులు చేర్పులు చేసుకోవచ్చున్నారు. పిడబ్ల్యుడి ఓటర్స్ విషయంలో ఫాం 8 కింద నమోదు చేసుకోవచ్చునని వివరించారు. యువత వారి ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవగాహన



కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుతోనే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని రాజ్యాగం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేలా చూడాలని, ఓటర్‌ను చైతన్య పరుస్తూ యువత 100 శాతం సద్వినియోగం చేసే దిశగా 5 కె రన్‌ను నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కె. సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిఈఓ జి.పాణిని, డిపిఆర్‌ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్, సూపరిండెంట్ రాజ్ ప్రకాశ్, ఎన్నికల సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన అడీషనల్ కలెక్టర్



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

జిల్లా అడీషనల్ కలెక్టర్ శనివారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సర్వీసు క్రమబదీకరణ కోసం ప్రభుత్వం ఇటీవలే 70 శాతం కొలమానంగా తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అడీషనల్ కలెక్టర్ మండలంలోని కోనాపురం, కాల్‌నాయక్‌తండా, జల్లి గ్రామాలను సందర్శిచారు. ఇందులో భాగంగానే మండలంలోని ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, పదహారుచింతల్‌తండా, పుల్లయ్యబోడుతండా, బోడమాణిక్యతండా గ్రామాలకు చేరుకున్నారు. ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎలా అమలు చేశారో వాటికి ప్రగతికి సంబందించిన నివేదికలు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, నర్సరీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంకా అభివృద్ధి పనులు పెండింగ్ వివరాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా హరితహారం పారిశుద్ద్య నిర్వాహణ వంటివాటిపై ఆరా తీశారు. అభివృద్ధిలో గ్రామాలు ఆదర్శంగా నిలువాలని ఇందుకు పంచయాతీ కార్యదర్శులదే పూర్తి బాధ్యత అన్నారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కార్యదర్శులు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుద్యాన్ని నివారణ, దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, ఫారెస్ట్ పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అవినాష్, సాంబరాజు, రాజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటుహక్కు వినియోగం, ఆవశ్యకత, ఓటునమోదు కార్యక్రమంపై నిర్వహించిన 5కెరన్‌ను జనగామ చౌరస్తాలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జెండా ఊపి ప్రారంభించారు. శనివారం ఉదయం జనగామ చౌరస్తానుంచి ప్రారంభమైన రన్ బతుకమ్మ కుంటలో ముగిసింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నేను ఖచ్చితంగా ఓటువేస్తాను అనే నినాదంతో జిల్లాలోని మూడు నియోజకవర్గకేంద్రాలలో ఈ5కె రన్ నిర్వహించామన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే మూడునియోజకవర్గాలలో ఓటరు నమోదు ప్రక్రియ అవగాహన కోసం ప్రత్యేక వాహనాల ద్వారా క్షేత్రస్థాయిలోప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుహాసిని, జనగామ మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, ఆర్డీవో మురళీకృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, సీఐలు శ్రీనివాస్, నాగబాబు, వార్డుకౌన్సిలర్లు, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, విద్యార్థిని విద్యార్థులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపిన ఏఎన్‌ఎంలు

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సెకండ్ ఏఎన్‌ఎంలు నాలుగో రోజు సమ్మెలో భాగంగా గాంధీ పార్క్ వద్ద శనివారం ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్రలు మాట్లాడుతూ సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు నిలిచిపోయినా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. ప్రభుత వ్ం బేషజాలకు పోకుండా 16 సంవ త్సరాల సర్వీసు దృష్ట్యా పరీక్షలతో సంబంధం లేకుండా అందరిని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి ఇప ్పటికే తీసుకుపోయామని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, సూర్యకాంతం, సమ్మక్క, ఆదిలక్ష్మి, సులోచన, శకుంతల, వీరలక్ష్మి, మమత, ఈశ్వరి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును నిర్ణయించేది యువత



**మహబూబాబాద్, ఆగస్టు19, ప్రభాతవార్త**

భవిష్యత్తును నిర్ణయించుకునే నిర్ణేతలుగా ఉన్న యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రభుత్వ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు పొందేందుకు, వారిలో స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 5కే రన్‌ను జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఓటుహక్కు వజ్రాయుధమని ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. 18సంవత్సరాలు నిండిన యువతియువకులు ఓటును నమోదు చేసుకొని ఓటుహక్కుశాతాన్ని పెంచాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ప్రజాస్వామ్యం ద్వారా మనకు ఇచ్చిన గొప్ప అవకాశం ఓటుహక్కు అని దానిని ఉపయోగించి దేశ భవిష్యత్తును మనమే నిర్మించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమైన 5కే రన్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ నుండి వ్యవసాయ మార్కెట్ నుండి జూనియర్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులోపాల్గొన్న యువతీయువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10వేలు, 6వేలు, 4వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా 18సంవత్సరాలు నిండిన యువతకు ఓటుహక్కు నమోదుకు ధరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, ఆర్డివో అలివేలు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, బి.అనిల్, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో ఓటరు అవగాహన**

**18ఏండ్ల వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడమే లక్ష్యం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చడమే లక్ష్యంగా ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 5కె రన్‌ను ప్రారంభించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగష్టు 21నుండి సెప్టెంబర్ 19వరకు ఎవరైతే 18సంవత్సరాలు నిండి ఉన్నవారిని ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దుశ్యంతో, అవగాహన కోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే డిసెంబర్, జనవరి నెలల్లో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎవరికైతే ఓటు హక్కు లేదో వారికి అవగాహన కార్యక్రమం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అందరినీ ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫిజికల్ పోలింగ్ స్టేషన్‌లకు వెళ్లిన ఓటరు నమోదు చేసుకోనట్లయితే మొబైల్‌లో ఓటర్ స్లిప్ లైన్ అనే ఆప్ ద్వారా కానీ వెబ్‌సైట్ ద్వారా గానీ ఓటరు నమోదు చేసుకోవచ్చున్నారు. ఈనెల 26, 27వ తేదీలలో ఏరియాలోని పోలింగ్ స్టేషన్‌లలో బిఎల్‌ఓలు, అధికారులు అందుబాటులో ఉంటారని, అదేవిధంగా సెప్టెంబర్ నెలలో మొదటి శనివారము, ఆదివారాలు కూడా బిఎల్‌ఏలు అధికారులు అందుబాటులో ఉంటారని, కావున కొత్తగా నమోదు చేసుకునేవారు మీపరిధిలోని బూత్‌లెవల్ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని సెప్టెంబర్ 19తర్వాత కొత్త ఓటరు నమోదు ఉండదని కావున ఈఅవకాశాన్ని 18సంవత్సరాలు నండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి అధికారులు, యువతి,

## కలెక్టర్ ఉత్తర్వులను పాటించాలి

*త్రిపురారం,19ఆగష్టు,ప్రభాతవార్త:*

ఉపాద్యాయుల సర్ధుబాటు,డిప్యూటేషన్‌లలోకలెక్టర్ ఉత్తర్వులను పాటించాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు సామ సైదులు,లావూరి హరినాయక్‌లు కోరారు.శనివారం మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వులను పాటించకుండాఉపాద్యాయుని ఇతర మండలాలకు ,ఇతర పాఠశాలలకు అక్రమ డిప్యుటేషన్‌లు సర్ధుబాట్లు చేశారని ,వాటిని వెంటనే రద్దుచేసి అక్రమ చర్యలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారి వెంట డి.శంకర్,కె.కమల,ఎస్.శివ ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి లోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు.లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు యాదగిరి, జిల్లా కోశాధికారి లాల్, మండల అధ్యక్షులు జలగం వేణు, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్యామ్, ఉపాధ్యక్షులు సాయిగౌతమ్, రమేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు కిష్టునాయక్, శ్రీరాములు, సుధీర్, గంగాధర్, భాస్కర్, అశోక్, శ్రీనివాస్, చింకు, అజ్జు, పరుశరాములు, రమేష్, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

## బిసి బంధులో విశ్వబ్రాహ్మణులకు అన్యాయం

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం బిసిల కులవృత్తిదారుల అభ్యున్నతి కోసం ఆర్ధిక సహకారం అందించేందుకు సబ్సిడితో ఇస్తున ్న రూ.1 లక్ష బిసి బంధు పథకానికి విశ్వబ్రాహ్మ ణులను ఒకరిని కూడా ఎంపిక చేయకపోవడం అన్యాయమని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తునికిపాటి మల్లాచారి విచారం వ్యక్తం చేశారు. శనివారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణు లందరు ఎక్కువశాతం వడ్రంగి పనితో జీవనం సా గిస్తున్నారని, ఎందరో నిరుపేదలు ఉన్న స్థానిక అధికార పార్టీ నాయకులు మాత్రం వారి చుట్టూ ఉండే కొందరికి ప్రాధాన్యత ఇస్తూ బిసిబంధులో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించకపోవడం విశ్వబ్రాహ్మణులకు గుర్తించకపోవడానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా అర్హులైన నిరుపేద బిసి వర్గాలకు బిసిబంధును ఇలా వారి అనుచరులకు, కొన్ని వర్గాలకు మాత్రమే అందించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు గమనించి విశ్వబ్రాహ్మణులకు బిసి బంధు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద్రోజు సతీష్‌చారి, తుంగతుర్తి జానకిరామా చారి, సూరోజు వెంకటేశ్వర్లు,లింగాచారి, సురేంద్రాచారి, బ్రహ్మాచారి, శోభన్‌బాబు, పులా ్లచారి, కొడకొండ్ల శివకృష్ణచారి, శేఖర్, వంశీకృష్ణ, వేణు, వెంకటాచారి, శ్రీను, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం



*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కె రన్ ఐ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంతో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం అన్నారు. ఓటు హక్కు పవిత్రమైందని పరిపాలన విధానానికి ఆయుధం లాంటిదని అన్నారు. యువ ఓటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ, రాష్ట్ర చట్టసభల్లో స్థానిక స్వపరిపాలన సంస్థలలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు ఓటు హక్కు నాంది పలికిందన్నారు. ఓటరు విజ్ఞతతోనే ప్రజాస్వామ్మ ప్రగతి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. 18 సంవత్సరాలు వయసు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహసీల్దార్లు, అధికారులు, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



*దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలను మండలంలోని పట్వారిగూడెం రైతువేదిక వద్ద మండల ఫొటో గ్రాఫర్స్ యూనియన్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఫొటో సృష్టికర్త లూయిస్ డాగే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఫొటో గ్రాఫర్‌లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మారుతూ ఫొటోగ్రఫీ చేయడం ద్వారా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాలకు పొటో ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెబుతుందని, ఫొటో గ్రఫీ ఒక మధుర జ్ఞాపకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, డిఎస్పీ వెంకటేష్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, యూనియన్ అద్యక్షుడు శోభన్‌రావు, వేణు, రామారావు, రహీం, గట్ల శ్రీనివాసరావు, కొడ శ్రీను, నాగేశ్వరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినికి సత్కారం



*దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

మండలంలోని మొద్దులగూడెం పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం ములకలపల్లి గురుకుల కళాశాలలో చదువుతున్న కోటమర్తి రమేష్-రత్నకుమారి దంపతుల కుమార్తె ప్రణతిశ్రీ కబడ్డీలో జాతీయ, రాష్ట్ర స్థాయిలలో పాల్గొని అనేక పతకాలు సాదించిన సందర్బంగా హెచ్ఎం ఎన్ నాగరాజు, ఎస్ఎంసి కమిటి చైర్మన్ సర్పంచ్ సున్నం రాముల ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విదంగా ఉపాధ్యాయులు సదరు విద్యార్థినికి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాము మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కూడా మన ప్రణతిశ్రీని ఆదర్శంగా తీసుకొని తమ తమ భవిష్యత్‌లను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ సుజాత, వార్డు సభ్యుడు ఒసోయం రాజబాబు, గ్రామ పెద్దలు సాయిల రామారావు, మెచ్చ రాము, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, కృష్ణారావు, కురం రాజారావు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి

*దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:*



మునుపెన్నడూ లేని విధంగా అశ్వారావుపేట నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అశ్వా రావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వ రరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం దమ్మపేటలో రూ.5కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే మెచ్చా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మందలపల్లి నుండి దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వరకూ సెంట్రల్ లైటింగ్ పనులకు కొబ్బరి కాయ కొట్టడం జరిగిందని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని అభివృద్ధి పనులు నేడు నియోజకవర్గంలో జరుగుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, చిన్నవెంకటేశ్వరావు, దారా యుగంధర్, జిన్నా తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు వినియోగంపై 5కె రన్



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగం, నూతన ఓటర్ల నమోదు ప్రక్రియపై ఓట్ ఫర్ సూర్ నినాదంతో అశ్వారావుపేటలో 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి జెండా తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని దేశ భవిష్యత్‌కు తోడ్పడాలని యువతకు పిలుపునిచ్చారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైందని, ఓటు వేయని వారికి ప్రశ్నించే హక్కు లేదని, ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, సిఐ కరుణాకర్, ఎస్ఐ శ్రీకాంత్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, డిటి సుచిత్ర, వ్యవసాయ కళాశాల డీన్, పలు పాఠశాలల అద్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎడిఎస్ ద్వారా 50శాతం రాయితీపై ట్రాక్టర్‌లు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం(ఆర్ఎడిఎస్) ఆధ్వర్యంలో 50శాతం రాయతీపై రైతులకు ట్రాక్టర్‌లు పంపిణీ చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ గజ్జల విఘ్నేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండలంలో దరఖాస్తు చేసుకున్న రైతులకు చైర్మన్ విఘ్నేష్,మేనేజింగ్ డైరెక్టర్‌రామకృష్ణ రాజురైతులకు అందజేశారు. కిసాన్ పరివార్ ఫౌండేషన్ హైదరాబాద్ నేతృత్వంలో కొత్తగూడెం రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వం పొందిన రైతులకు 50శాతం సబ్సిడీపై ట్రాక్టర్‌లు అందజేసినట్లు తెలిపారు. ఆర్ ఎడిఎస్ సంస్థ రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతుందని, భవిష్యత్‌లో వ్యవసాయ ఆధారితపరిశ్రమలు నెలకొల్పడానికి చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, సిఇఓ సుబ్బారావు, పాల్గొన్నారు.

## కలుపు నివారణపై అవగాహన



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్శిటీ ఉద్యాన విశ్వ విద్యాలయం ద్వారా అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యం లో మండలంలోని దత్తత గ్రామమైన అల్లిగూడెంలో వయ్యారిభామ పార్థీనియా కలుపు నివారణపై అవగాహన నిర్వహించారు. శనివారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ జి విజయ్ కృష్ణ మాట్లాడుతూ వయ్యారి భామ కలుపు మొక్క వలన కలుగు అనర్థాలను, దీని నిర్మూలణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మొడియం కృష్ణవేణి, హార్టికల్చర్ సిబ్బంది కట్టా సుబ్బారావు, నరేంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైరాలో 5కే రన్ విజయవంతం




## ఎలక్షన్ యాప్‌ను వివరించిన జెసి మధుసూదన్‌నాయక్





*వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన వైరాలో వైరా నియోజకవర్గస్థాయిలో ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన 5కే రన్‌లో భాగంగా వైరాలో పోలీస్, రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమాన్ని స్థానిక రింగు రోడ్డు వద్ద జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్, వైరా ఏసిపి రెహమాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 5కే రన్ రింగు రోడ్డు నుండి ప్రారంభమై తిరిగి రింగు రోడ్డు వద్దకు చేరింది. అనంతరం స్థానిక రింగు రోడ్డు వద్ద జెసి మదుసూదన్‌నాయక్ మాట్లాడుతూ ఓటర్లు చైతన్యవంతం చేసే దానిలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతిఒక్కరూ ముఖ్యంగా తెలుసుకోవాలని, దానికి గాను దేశవ్యాప్తంగా కొత్తగా ఎలక్షన్ యాప్ అందుబాటులోకి తీసుకొని వచ్చిందని, ఆ యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని ఆ యాప్‌లో మీ ఓటు ఉందో లేదో చూసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 5కే రన్ కార్యక్రమంలో లయన్ సభ్యులు, వైరా గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు, విద్యార్ధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ సునావత్ సాగర్, కారేపల్లి సిఐ తిరుపతిరెడినడ, వైరా డిప్యూటీ తహశీల్దార్ రాము, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఆర్ఐ మెచ్చా మెచ్చా వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, వైరా ఎస్సై మేడా ప్రసాద్, కొణిజర్ల ఎస్సై శంకర్‌రావుతో పాటు ఏన్కూరు, జూలురుపాడు, కారేపల్లి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఐదు మండలాల తహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు



*వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోవరల్డ్ ఫొటోగ్రాఫి దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ఫొటోగ్రాఫర్లకు దళితబంధు, బిసి బందు, మైనార్టీ బందు పథకాలు అమలు చేయాలని కోరారు. ఫొటోగ్రాఫర్లు ఐక్యతగా పనిచేసి యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బుస్ డిజిటల్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీను, కోశాధికారి రామకృష్ణ, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, జనార్ధన్‌రావు, రవి, భారతి, బాబురావు, ప్రేమ్‌కుమార్, విజయ్, ప్రవీణ్, చందు, అనిల్, సంతోష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీరు విడుదల చేయాలి



*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఎం కార్యాలయం అరిబండిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ కింద లక్షల ఎకరాలలో వరిసాగుకు రైతులు ఏర్పాట్లు చేసుకున్నందున ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనా న్నయని, భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, ఆయకట్టు పరిధిలో ఇప్పటికే కొన్ని వేల ఎకరాలలో బోర్ల కింద నాట్లు వేశారని, మరికొన్ని చోట్ల దుక్కి దున్ని నారు పెంచి నాట్లకు సిద్దమయా ్యరని, వర్షాలు రాక భూగర్భ జలాలు అడుగంటి వేసిన నాట్లకు నీరందక నేల బీటలు వారుతుందని రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కుంకు తిరపతయ్య, ఆనగంటి మీనయ్య, ఎడ్ల సైదులు, గుర్రం ఏసు, పటాన్ జాని పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

ఈనెల 20న సూర్యపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు అధ్యక్షతన నిర్వహించిన సనా ్నహక సమావేశంలోపాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమాలకుముఖ్యమంత్రి కెసిఆర్ విచ్చేస్తున న్నందున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వచ ్ఛందంగా తరలివచ్చి సభను జయప్రద ం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్లశ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌని ్సలర్ భాషా, మహిళ పట్టణ అధ్యక్షురాలు కట్ట కళావతి,మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణుసహస్రనామ పారాయణములు

*మేళ్ళచెరువు ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా విష్ణు సహ స్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, భజనలు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దళితుల జీవన ప్రమాణాల మెరుగే సర్వే లక్ష్యం



*త్రిపురారం,19ఆగష్టు,ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిద పథకాలకింద అమలు చేస్తున్న సంక్షేమ ఫలాల వినియోగం,వాటి జీవన ప్రమాణాల మెరుగు,ఆర్థిక స్థితిగతులు, జీవోపాదులపై సాంకేతిక వినియోగం తదితర అంశాలపై ఎంపిక చేసిన గ్రామాలలో క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుననట్లు సెంటర్‌ఫర్ ఎకనామిఒక్; సోషల్ స్టడీస్ పరిశోధకులు డాక్టర్ సిలువేరు హరినాథ్ తెలిపారు.

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాస్త్ర సాంకేతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ సైన్‌స అండ్ టెక్నాలజీ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాలో ఎంపిక చేసిన 4వందల గ్రామాల్లోని దళిత కుటుంబాలను సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని బొర్రాయి పాలెంలో శనివారం హరిజన వాడలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఎంపిక చేసిన 22గ్రామాలలో మండలంలోని బొర్రాయి పాలెం , బెజ్జికల్ కంపాలపల్లి గ్రామాలలోని దళిత వాడల్లో సర్వే నిర్వహించి ఎంపికచేసిన 25కుటుంబాల సమాచారం క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు.

ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అందిస్తున్న వివిద సంక్షేమ పథకాలు,వాటి వల్ల ప్రయోజనాలు,వ్యవసాయ వ్యవసేతర ఉపాధి రంగాలు వాటివల్ల ప్రయోజనాలు,తదితర అంశాలపై సభ్యులు ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో పొందుపరిచిన అంశాలపై సమగ్ర నివేదికను ఆయా శాఖలకు అందజేస్తామని అన్నారు. ఈ సర్వేఫలితాలు వారి జీవితాలలో వెలుగులు నింపుతాయని అన్నారు. సర్వేలో బందం సభ్యులు తిరుపతి, రాజేష్,యామిని, జ్యోతి , సునీల్, అఖిల్, పంచాయతీ కార్యదర్శి పట్టేం భిక్షపతి,తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్




*వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:*

సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంప్ వైరా రజబ్‌అలి భవనంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో అన్ని రకాల రక్త పరీక్షలు, ప్రముఖ వైద్యులు కార్మికులకు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ వైరా పట్టణంలో ఉనన కార్మికులు విష జ్వరాలలో, బిపి, షుగర్‌లతో ఇబ్బందుడు పడుతున్నారని, అలాంటి వారికి ఉచితంగా పలురకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసర్ సలహాతో ఇలాంటి ఉచిత పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

*వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మున్సిపాల్ సిబ్బందితో కలిసి ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ఇంటింటికి హరితహారంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని, ప్రతిఒక్కరూ మొక్కలను ఇంటి ఆవరణలో నాటి వాటిని పెంచి పెద్ద చేయాలని కౌన్సిలర్ సునీత ప్రసాద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నివారణకు చెట్లు పెంపకం ఎంతో అవసరం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో హరితహారం

*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*

కల్లూరు గురుకుల కళాశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా 600 హరితహారం మొక్కలను నాటారు. నీడ, పూలు, పండ్లు ఇచ్చే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై వక్తృత పోటీలు నిర్వహించారు. ప్రతిభ కలిగిన వారికి బహుమతులను ప్రిన్సిపల్ శ్రీలత అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రాణవాయువు నిచ్చే మొక్కలు నాటి సంరక్షించి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు కళ్యాణి, ఉపాధి హామీ జెఈ



పుల్లారావు, టెక్నికల్ అసిస్టెంట్లు మురళి, ముత్తయ్యలతో పాటు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## కార్మికుల హక్కుల రక్షణే ఏఐటీయూసీ ధ్యేయం

*సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కార్మికుల హక్కులు కాపాడటమే ధ్యేయంగా ఏఐటీయూసీ పని చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జన రల్ సెక్రటరీ వాసురెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసీ సత్తుపల్లి బ్రాంచ్ మహా సభ రెండవ రోజు శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఈ మహా సభ అనంతరం సత్తుపల్లి బ్రాంచ్ నూతన కార్యదర్శి సముద్రాల సుధాకర్‌తో పాటు 33 మంది కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఉత్సాహంతో కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీతారామయ్య నూతన కమిటీ సభ్యులకు సూచించారు. ఏఐటీయూసీని




బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్మిక వర్గం నిరంతరం చైతన్యం కావాలని, అందుకు నూతన కమిటీ బాధ్యత తీసుకోవాలని కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధనపు కార్యదర్శి మిరియాల రంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు సెక్రటరీ కె. రాజ్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జునరావు, బ్రాంచ్ కార్యదర్శి వీరస్వామి, ధార భీమయ్య, ఘట్టయ్య, సూర్య ప్రకాష్‌రావు, ప్రసాద్, రామకృష్ణ, యోషోబు తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శిగా సుధాకర్ ఏకగ్రీవం:**

సత్తుపల్లి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శిగా సముద్రాల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయనతో పాటు 33 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. సత్తుపల్లి బ్రాంచ్ మహా సభ రెండవ రోజు శనివారం ఈ దిగువ తెలిపిన

వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏడుగురిని ఆఫీస్ బ్యారర్లగా ఎన్నుకున్నారు. ధార భీమయ్య ఉపాధ్యక్షులు, జాయింట్ కార్యదర్శిగా సూర్యప్రకాష్, కోశాధికారిగా దమ్మాలపాటి నర్సింహారావు, అధనపు సెక్రటరీ గద్ద నర్సింహారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా భరణి, అధరనపు కార్యదర్శిగా బి. ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

*పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త*



మమతా మెడికల్ కాలేజి జనరల్ హాస్పటల్ అండ్ సూపర్ స్పెషాలిటి ఖమ్మం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వియం. బంజర జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం ఉచిత మెగా కంటి వైద్యశిబిరం, వి.ఎం. బంజర్ శ్రీ రాజ సాయి మందిరం ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కల్లూరు ఏసిపి రామానుజం ప్రారంభించారు. ఈ శిబిరంలో 500 మంది చికిత్స చేయించుకోగా, 121 మందికి శుక్లాల ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం మెడికల్ ఆసుపత్రికి తరలించారు. శిబిరంలో డాక్టర్లు సిద్ధార్థ, నవీన, శ్రావణి, విక్రమ్, అనిల్, నరేష్ పరీక్షలు నిర్వహించారు. జెన్నారెడ్డి నరసింహారెడ్డి, విజయ, ఉమా, శ్యామల జ్యోతి, హైస్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మమత యాజమాన్యానికి, క్యాంప్‌కు హాజరైన డాక్టర్లు, సిబ్బంది, హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులకు శ్రీ రాజ సాయి మందిర చైర్మన్ జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థినులకు స్టీల్ గ్లాసులు పంపిణి



*పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ హైస్కూల్ నందు 1989-1990వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల తరపున హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నుండి విద్యార్థినులకు స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బలవర్ధకమైన ఆహారం అందజేసే నిమిత్తం రాగి జావా కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, రాగి జావా తాగేందుకు గాను సుమారు రూ. 6 వేలు విలువచేసే 250 స్టీల్ గ్లాసులను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం నరసింహారావు, వెంకటేశ్వరరావు, శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లు ఐక్యతగా పనిచేసి యూనియన్ అభివృద్ధికి కృషిచేయాలి



*తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త*

ఫొటోగ్రాఫర్లు ఐక్యతగా పనిచేసి యూనియన్ అభివృద్ధికి కృషిచేయాలని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ప్రశాంత్‌చెర్రి కోరారు. ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన తల్లాడలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ఎండి అల్తాఫ్, ఎస్సై సురేష్, ఫొటోగ్రాఫర్లు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు మారుతున్న కాలానుకనుగుణంగా టెక్నాలజీను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ఫొటోగ్రాఫర్లకు దళితబంధు, బిసి బంధు, మైనార్టి బంధు పథకాలు అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిలతో పాటు షేక్ ఆసిఫ్, గుమ్మా నరేష్, గుమ్మా రామకృష్ణ, గురజాల నారాయణరావు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తులను వేగవంతంగా పరిశీలన చేయండి

**కామేపల్లి:** గృహలక్ష్మీ పథకం దరఖాస్తులను వేగవంతంగా పరిశీలన చేయాలని ఎంపిడివో కె. విజయభాస్కర్‌రెడ్డి కోరారు. కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో శనివారం పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, తహాశీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మోసం రవి, దరఖాస్తు దారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఎస్ఎస్‌పాలెంలో ఫాగింగ్



*సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

వర్షాకాలం దృష్ట్యా దోమల భారిన పడి ప్రజలు వివిధ రకాల వ్యాధుల భారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రజల ఆరోగ్యవంతంగా ఉండేందుకు గాను ముందుగా జాగ్రత్త చర్యగా సత్తుపల్లి మండలం, సధాశివునిపాలెంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మందపాటి సూర్యప్రకాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఫాగింగ్ నిర్వహించారు. సధాశివుని పాలెంలోని అన్ని వీధులలో దోమల నివారణకుగాను ఫాగింగ్ నిర్వహించారు.

## కిష్టారంలో సోలార్ లైట్లు ఏర్పాటు

*సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



కిష్టారం గ్రామ పంచాయతీలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 40 సోలార్ లైట్లను మంజూరు చేయడం జరిగింది. సింగరేణి సంస్థ ఇచ్చినటువంటి ఈ సోలార్ లైట్లు కిష్టారం గ్రామంలో అవసరమైన చోట్ల సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్, ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు ఆధ్వర్యంలో శనివాం లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి, హైస్కూల్ హెడ్ మాస్టర్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు , సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘ నాయకులను కలిసిన డాక్టర్ మట్టా



*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెన్నూరు గ్రామ వడ్డెర సంఘం నాయకులను శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కెవిఆర్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ విభాగం కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, ఏనుగు సత్యం బాబు, ఉస్మాన్, తురాబాలి, మ్యాంగో బాజీ, కప్పి, ఎనుముల రాము, రేపాకుల రామకృష్ణ, కుక్క యాలాద్రి, నల్లగట్ల పుల్లయ్య, వరిగడవు బాబురావు, నల్లగట్ల వసంతరావు, సంగెపు రామకృష్ణ, తోడేటి కోటయ్య, రంగా, శ్రీను, జల వెంకటేశ్వరరావు, సుమన్, చల్లా లక్ష్మి నారాయణ, పుల్లారెడ్డి, కన్నయ్య, రాం భద్రాచారి, కోలా కోటయ్య, మోహన్, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం...మౌళిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అధికారులు,ఉద్యోగులు గ్రామాలలో నిర్వహించాలని ఎంపిపి బానోత్



సునీతరాందాస్,ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రగతి నివేదికలను పరిశీలించారు. అధికారులు,ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని,జవాబుదారితనంను కలి్గ ఉండాలని ,బాధ్యతయుతంగ విధులు నిర్వహించి లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మౌళిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఐబి,ఎక్సైజ్,ఆర్‌అండ్‌బి అధికారుల గైర్హాజర్‌పై ప్రజాప్రతినిధులు ఆగ్రహంను వ్యక్తం చేశారు.ఖమ్మం నుండి కామేపల్లి మీదుగా గాదెపాడు, ఇల్లందుకు అదనపు బస్సు సర్వీసులను కొనసాగించాలన్నారు. సర్వసభ్య సమావేశంకు సభ్యుల సమాచారం నిమిత్తం ముందస్తుగా ప్రగతి నివేదికను అందించకపోవడం పట్ల ఐటిడిఏ ఏఈ పై ఎంపిపి సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దులపల్లి ఎంపిటిసి గుగులోత్ గబ్రునాయక్ ,గరిడేపల్లి సర్పంచ్ దారావత్ రాంజీనాయక్ సభలో చేసిన అభివృద్ధిపనులకు బిల్లులను చెల్లించి ఆదుకోవాలనివిన్నవించారు.ముచ్చర్లలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు విద్యుత్ సదుపాయం కల్పించాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు.ఈ సమావేశంలో తహశీల్ధార్ టి.శివయ్య,ఎంపివో జివిఎస్,ఏవో బి.తారాదేవి,ఏపివో అద్దంకి శ్రీరాణి,మిషన్‌భగీరథ గ్రిడ్ విభాగం ఏఈఈ ఎం.చిరంజీవి,మిషన్ భగీరథ ఇంట్రా వర్క్‌ఇన్స్‌పెక్టర్ కె.అంజంరాజు, పిఆర్ ఏఈ వాసు,డాక్టర్ నెల్లూరి చందన,ఏపిఎం ఈసి వెంకటేశ్వర్లు,మండల పశువైద్యాధికారి గోపికృష్ణ,ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు,సిఇవో గాదె నాగయ్య,ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి,మాలోత్ శంకర్,సునీత,బి.అనురాధ, కె.మంజుల,సర్పంచ్ కిన్నెర నాగయ్య,మండల పరిషత్ ఇన్‌చార్జి పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు,మ్యాట్రిన్ బి.వసంత,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వి.లలితమ్మ,బి.వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండా పాఠశాలలో విద్యార్థులకు డైరీలు,జనరల్ నాలెడ్జి పుస్తకాలు పంపిణీ



**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు డైరీలు,తెలుగు,ఇంగ్లీషు కాపీరైటింగ్స్ పుస్తకాలు,జనరల్ నాలెడ్జి పుస్తకాలతోపాటు ఇతర అభాస్యసన సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు.భద్రాచలం ఐటిడిఏ సరఫరా చేయడంతో వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు రాజా,ఉపాధ్యాయులు సపవట్ కిషన్,విద్యాకమిటి చైర్మెన్‌లు విద్యార్థులకు పంపిణీ చేశారు.పుస్తకాలు,అభాస్యసన సామాగ్రి సరఫరా,పంపిణీ చేసినందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఐటిడిఏ పివో,ఖమ్మం డిడి,ఏసిఎంవో రాములు,ఎస్‌సిఆర్‌పి బాల కు కృత్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్ధిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
ఇటీవల నేలకొండపలి్ల గ్రామంకు చెందిన అడపా శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆధేశాలతో నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నాయకత్వంలో పట్టణ బిఆర్‌ఎస్ కమిటీ ఆధ్వర్యంలో మృతుడు అడపా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు శనివారం రూ.10వేలు నగదు ఆర్ధిక సహాయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్‌ఎస్ నాయకులు కైలాసపు వెంకటేశ్వర్లు, పగిడికత్తుల రాంబాబు, పిట్టల వెంకటేశ్వరరావు, ఆకుల వెంకయ్య, లింగం యలమంద, కందాళ యువత అధ్యక్షుడు దాసరి ఉదయ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్‌ల నిరాహారదీక్షలకు కాంగ్రేస్ సంఘీభావం



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలేనిరాహరదీక్షలు శనివారం నాటికి 55వ రోజుకు చేరాయి. పార్టుటైమ్ స్వీపర్‌లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, తొలగించిన స్వీపర్‌లను విధులలోకి తీసుకోవాలని, చనిపోయిన స్వీపర్‌ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, రూ.15లక్షలు ఇన స్రెన్స్ చెల్లించాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. ఈ రిలేనిరాహరదీక్షలో ప్రభుత్వ పార్టుటైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడుషేక్.ఇమాంమ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య, నాయకులు బి.రాములు, అంజయ్య, బాబు, హుస్సేన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ రిలేనిరాహరదీక్ష శిభిరంను రాష్ట్ర యువజన కాంగ్రేస్ నాయకుడు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి మెంబర్ మీసా ముత్తయ్య, కాంగ్రేస్ నాయకులు దండా సత్యనారాయణ, మామిడి వెంకన్న, బెల్లం శ్రీనివాసరావు, ఎర్రబెల్లి శ్రీను, మహేశ్వరి వెంకన్న సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు.

## ఓటుహక్కు అవగాహనపై 5కె రన్



**ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : ఆగస్టు 19**
ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే అంశంపై 5కె రన్ శనివారం నిర్వహించారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రూరల్ మండలం జలగం నగర్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, 4 మండలాల తాసీల్దార్లు, సంబంధిత అధికారులు, కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.




## ఎమ్మెల్యే కందాళ ఆర్ధిక సాయం



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి గ్రామంలోని పాతబస్టాండ్ వద్ద గల ఎస్సీ కాలనీలోని బైండ్ల కులస్తుల అభ్యర్ధన మేరకు బంగారు మైసమ్మతల్లి దేవాలయం నిర్మాణం కోసం రూ.1లక్షా 50వేలు నగదు విరాళంను ఆర్ధిక సహాయంగా శనివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి అందచేసారు. అలాగే, స్ధానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నాచేపల్లి కోలాట బృందంకు రూ.50వేలు నగదు ఆర్ధిక సహాయంను ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి్ల మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్ధానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, మండల బిఆర్‌ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నేరెళ్ళ నర్సింహారావు, నల్లాని మల్లిఖార్జునరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, గారపాటి నర్సింహారావు, లింగం యలమంద, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, కందాళ యువత అధ్యక్షుడు దాసరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు మండల ఫోటోఅండ్‌వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184 వరల్డ్ ఫోటోగ్రఫీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ధానిక ప్రభుత్వ హస్పిటల్ నందు రోగులకు పాలప్యాకెట్‌లు, బ్రెడ్లు, పండ్లను నేలకొండపలి్ల ఎస్సై బి.సతీష్, స్ధానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ పంపిణీ చేసారు. అనంతరం ఫోటోస్ సెక్షన్‌లో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి నందు మండల ఫోటోఅండ్‌వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, కోశాధికారి వల్లాల ఉపేందర్, సభ్యులు పొట్టపింజర ఆదాం, కొత్తకొండ వెంకటేశ్వరరావు, మారగాని పద్మారావు, రామగిరి రవి, దండా శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, కైలాసపు రేణు, సందీప్, నిమ్మల నరేష్, బోయిన ఉపేందర్, ఎస్‌కే.మౌలానా, గణపారపు వీరబాబు, కుక్కల వినోద్, బొడ్డు మహేష్, జనార్ధన్, చారీ పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

**కామేపల్లి,** : కామేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కామేపల్లి టౌన్ ఫీడర్,రామకృష్ణాపురం ఫీడర్, ఊటుకూరు ఫీడర్,కామేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు ఆదివారం కరెంటు నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివారం తెలిపారు.ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు 33కెవి సబ్ స్టేషన్ కామేపల్లిలో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కరెంటు సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయంను విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమానమైన ప్రాధాన్యత

**- ముస్లింలకు సబ్సిడీ చెక్కులను అందజేసిన విప్ రేగా కాంతారావు**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

సంపద సృష్టించడం, సృష్టించినటువంటి సంపదను పేదలకు పంపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ముస్లీంలకు నూరుశాతం సబినసడీ కింద అందజేయనున్న లక్ష రూపాయలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఏరల్పాటు తదుపరి అన్ని వర్గాల ప్రజలకు సమానమైన ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఆర్థిక చేయూతను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గతంలో 50 వేల రుణాలు కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. రంజాన్ పండుగకు కానుకనులు, ఇంమాంలు, మౌజన్‌లకు గౌరవ వేతనం, మసీదులు మరమ్మతులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధి కల్పించేందుకు లక్ష రూపాయలు నూరుశాతం సబినసడీతో తిరిగి కట్టాల్సిన అవసరం లేకుండా మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా నేడు 140 మందికి ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. రెండవ విడత ప్రతీ నియోజకవర్గానికి 120 మందికి అందజేస్తామని చెప్పారు. ప్రజలురాలేదని అపోహపడొద్దని, ఇది నిరంతరం కొనసాగే పథకం అని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ముస్లీంలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నూరు శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ వర్గాలకు కూడా లక్ష రూపాయలు పూర్తి సబినసడీతో అందజేస్తున్నట్లు చెప్పారు. ఏ రాష్ట్రంలో అమలు జరగని విధంగా, ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా కేవలం మన రాష్ట్రంలోనే మైనార్టీలకు లక్ష రూపాయలు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతుబంధు, దళితబంధు, బీసీబందుతో పాటు ముస్లీంలకు నూరు శాతం సబినసడీతో లక్ష రూపాయలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... విడతలు వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఈపథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. మైనార్టీల ఆర్థికాభివృద్ధికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. మొదటివిడతలో జిల్లా వ్యాప్తంగా 140 మందికి కోటి 40 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ నిధులు ద్వారా వ్యాపారాలు చేసేందుకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్లచంద్రశేఖర్‌రావు, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# మణుగూరులో స్వల్ప భూకంపం

**-భయంతో వణికిన ప్రజలు**

**-నిర్ధారించని ప్రభుత్వ యంత్రాంగం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

మణుగూరు మండలంలో శనివారం భూమి స్వల్పంగా కంపించింది. భూకంప తీవ్రతపై ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన ప్రకటన చేయనప్పటికీ మణుగూరు మండల, పట్టణ ప్రజలు భూ కంపానికి భయంతో వణికిపోయారు. సింగరేణి పరిహాక ప్రాంతం కావడంతో రోజు వారీగా సింగరేణి సంస్థలో ఓబీ, బొగ్గు వెలికి తీసేందుకు సంస్థలో జరుగుతున్న బ్లాసింగ్‌గా తొలుత ప్రజలు భావించారు. భూమి కంపించన సమయం సాయంత్రం 4:35 నిమిషాలు కావడంతో జరిగిన భూ ప్రకంపనతో సింగరేణి సంస్థకు ఎటువంటి సంబంధం లేనట్లుగా నిర్ధారణ అయ్యింది. దీనితో శనివారం 4:35 నిమిషాలకు భూమిలో జరిగిన ప్రకంపన భూకంపంగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు. సుమారు 5 సెకండ్ల పాటు మణుగూరు పట్టణం, మండలంలోని పలు ప్రాంతాల్లో ఒక్క సారిగా కంపించింది. భూమి స్వల్పంగా కపించడంతో భూకంపం వచ్చిందని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికంగా ఎటువంటి ఆస్థి నష్టం జరగలేదు. ఈ ఘటనపై అధికారులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఈ విషయంపై సింగరేణి అధికారులను సంప్రదించగా ప్రతి రోజులానే మధ్యాహ్నం 3 గంటలకు పీకే ఓసీ–2లో, పీకే ఓసీ–4లో 3:20 నిమిషాలకు, మణుగూరు ఓసీలో 3:10 నిమిషాలకు బ్లాసింగ్ నిర్వహించినట్లు తెలిపారు.



# నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు రూ.50 వేల డీడీని అందించిన ఎడవల్లి

**కొత్తగూడెం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

హైదరాబాద్ గాంధీభవన్‌లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచికాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరఖాస్తు , రూ.50 వేలు డీడీని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలో నేను పోటీలో ఉంటానని, కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పీసీసీ, ఏఐసీసీ ఆదేశానుసారం పిలుపునిచ్చిన ప్రతీ ఒక్క కార్యక్రమం చేసుకుంటూ నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత 50 సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గంకు చెందిన వారికి టిక్కెట్ ఇవ్వడం జరుగుతుందని, కొతనతగూడెంలో బీసీ సామాజిక వర్గం ఎక్కువ నాకు టిక్కెట్ ఇస్తే గెలుపు అనేది నల్లేరుపై నడకలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలి




**- 5కే రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఆగస్టు 19 – ప్రభాతవార్త:**

నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, ఓటుహక్కు వినియోగించుకోవడం నా బాధ్యత అని, ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. నూతన ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యతపై భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశపై 5కే రన్ నిర్వహించినట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో పోస్టాఫీస్‌నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్కు వరకు నిర్వహించిన 5కే రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పనకు చేపట్టిన స్వీప్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా 5కే రన్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ 5కే రన్‌లో ప్రజలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కళాశాలల విద్యార్థులు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాలొనగని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకం అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒకనకరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదు కావడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, ఆడిట్ అధికారి వెంకటరెడ్డి, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం రాంరెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, క్రీడల అధికారి పరంధామరెడ్డి, సీపీవో శ్రీనివాసరావు, తూనికలు కొలతల అధికారి మనోహర్, మైనింగ్ అధికారి జయ్‌సింగ్, సబిత, ఆర్డీవో శిరీష పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇల్లందు, ఇల్లందు టౌన్,
పాల్వంచ రూరల్,
భద్రాచలం టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం బ్యూరో ఇన్‌చార్జ్
సెల్ : 8008003364
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా